RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :186 సోమవారం , అక్టోబర్ 27, 2025, పేజీలు -20 వెల :5/-

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను గెలిపించాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఒక మినీ ఇండియాగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని కొనియాడారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవం - మిగతా2లో

## బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది

ఆ ఎంపీ చిట్టా బయట పెడతా.. -రైతులు దగా పడ్డారు..
-పట్టాలు వెంటనే ఇవ్వాలి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనంబాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు కవిత. ఆదివారం నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు కవిత జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.ఆ ఎంపీ చిట్టా బయట పెడతా.. - మిగతా2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

-ప్రజాపాలనలో సమస్యల పరిష్కారానికి కృషి..
-యూసుఫ్ గూడాలో మంత్రి పొన్నం ప్రచారం

హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్, శివసేన రెడ్డి, సంజయ్ గౌడ్, ఇతర ముఖ్య నేతలు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు వివరించిన మంత్రి పొన్నం. భారీ ర్యాలీగా వెళ్తూ మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అభ్యర్థించిన మంత్రి. అనంతరం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ - మిగతా2లో





## జూబ్లీహిల్స్ ఓటర్లలో ఉత్సాహం నింపుతున్న మంత్రి సీతక్క ప్రచారం

-మధురానగర్‌లో గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసిన మంత్రి సీతక్క.
-కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఆశీర్వదించాలని ఓటర్లకు మంత్రి విజ్ఞప్తి.

హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మధురానగర్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్. స్వయంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రతి గడపకు చేరుకున్న మంత్రి సీతక్క. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజల కోసం చేస్తున్న సేవలను వివరించారు. గత మూడు సార్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చినా అభివృద్ధి జరగలేదని ప్రజలకు గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారంలో ఉన్న - మిగతా2లో

## కారు కావాలా? బుల్డోజర్ కావాలా?

రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోంది: కేటీఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ హోటల్స్ కార్మిక యూనియన్ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. పలువురు హోటళ్ల కార్మిక నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ2లో




## యాస, భాష, అబద్ధం చెప్పే వాళ్ళకు బుద్ధి చెప్పండి

● సేవా దృక్పథంతో పనిచేసే నవీన్ యాదవ్ ను గెలిపించండి..
● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కి మద్దతుగా ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోనీ సోమాజిగూడ డివిజన్ లోని ఉషా ఎంక్లైవ్ లో ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పది ఏళ్ళ టిఆర్ఎస్ హయంలో ప్రజలను అనేక ఇబ్బందుల గురిచేసి మళ్లీ మరోసారి మోసం చేసేందుకు వచ్చే నాయకులకు బుద్ధి చెప్పాలని మంత్రి ఉషా ఎంక్లైవ్ సొసైటీ వాసులను కోరారు. ఈ సారి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ యాస, భాషతో పాటు మరో మారు అబద్దాలు చెప్పి ఈ ఎన్నికల్లో గెలవాలనే కుట్రలు పన్నే వారికి తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి -మిగతా2లో

## మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే.

-మహేష్ గౌడ్ షాకింగ్ కామెంట్స్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో ఫేస్-2 విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకిగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మెట్రో పనులు చేపట్టేలా ఆయన ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఆదివారం ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ చేశారు. కిషన్‌రెడ్డి మెట్రో కోసం కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని నిలదీశారు. మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినేనని ఆరోపించారు.



కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మెట్రోఫేస్-2 పూర్తి చేయాలని కోరారు మహేష్ కుమార్ గౌడ్.మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. సబర్మతి నిరాశ్రయులకు కూడా కేంద్ర ప్రభుత్వం ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తాము మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు -2లో

## గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పలు రాష్ట్రాలు సబ్సిడీలు అందిస్తున్నాయని ఉద్ఘాటించారు. గోమాతను కొంతమంది ద్వేషిస్తారని.. ఇది ఏమాత్రం మంచిది కాదని చెప్పుకొచ్చారు. ఓ మతానికి ముడిపెట్టి గోమాతను అవమానించడం సరికాదని తెలిపారు కిషన్‌రెడ్డి. పట్టణ వీధుల్లో గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయని.. వీటిని నివారించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గోవుల సంఖ్య పెరుగుతోందని.. మనం వాటిని పరిరక్షించుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోనిలో గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గో విజ్ఞాన -మిగతా2లో

## చాదర్‌ఘాట్ కాల్పుల ఘటనపై డీజీపీ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ నడిబొడ్డున తుపాకీ కాల్పుల ఘటనపై డీజీపీ శివధర్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. శనివారం చాదర్‌ఘాట్‌లో పోలీసులపై మొబైల్ స్నాచర్లు కత్తితో దాడికి యత్నం చేశారని తెలిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడే వారిని పట్టుకునే క్రమంలో నిందితులు కత్తితో దాడి చేశారని.. డీసీపీ చైతన్య కుమార్, గన్ మెన్ మూర్తి 750 మీటర్లు వెంబడించి నిందితులను చేజ్ చేశారని తెలిపారు.అందులో భాగంగా నిందితులు కత్తితో దాడి చేశారని మిగతా2లో







## తెలంగాణలోనూ సర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా (ఎస్ఐఆర్) సవరణలో బాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు నియోజకవర్గ ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేబుల్‌టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ -మిగతా2లో

## గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే

కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గోసంతతిని కాపాడుకోవడం మత విశ్వాసం కానేకాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లేనని, ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్లేనని పేర్కొన్నారు. ఇస్లాంలోనూ కొందరు మత పెద్దలు గోవును పక్కన పెట్టుకుని నమాజ్ చేసిన దృశ్యాలను తాను చూశానని అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నారాయణగూడ కేఎంఐటీ ఇంజనీరింగ్ కాలేజీ, తెలంగాణ గో సేవా విభాగం ఆధ్వర్యంలో 'గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం'పై రాష్ట్రస్థాయి -మిగతా12లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## యాస, భాష, అబద్ధం చెప్పే వాళ్ళకు బుద్ధి చెప్పండి

-మొదటిపేజీ తరువాయి: గతంలో ఓడిన మీ మధ్య ఉంది సేవ దృక్పథముతో పని చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మీకు ఏ కష్టం, ఇబ్బంది ఉన్నా మాకు ఫోన్ ద్వారా తెలియజేస్తే ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా తీర్చి దిద్దేందుకు గాను నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని మంత్రి కోరారు. పదేళ్ల కాలంలో మంత్రులను సామాన్య ప్రజలు కలిసే అవకాశం కల్పించిన టిఆర్ఎస్ నాయకులు తిరిగి ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తున్నారని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా మంత్రులు అలాగే ప్రజలకే సమస్య వచ్చిన వారి ఫిర్యాదులను స్వీకరించినందుకు ప్రజాభవంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ ఠాకూర్ , మేడిపల్లి సత్యం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె. లక్ష్మారెడ్డి, మూడ ఛైర్మన్ కీస వేణు, లైబ్రరీ ఛైర్మన్ డా. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను మతంతో ముడిపెట్టడం సరికాదు

-మొదటిపేజీ తరువాయి: గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

### గోవులతో సమాజానికి లాభాలు

'ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన నాకు గోమాతపై ప్రత్యేకమైన గౌరవం, వాటి రక్షణపై అవగాహన ఉంది. అలాగే, గోవులతో సమాజానికి చేకూరే అపారమైన లాభాలు నాకు పూర్తిగా తెలుసు. పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరుగుతుంటే కలిగే ఆనందమే వేరు. ఆ దృశ్యం చూసి తరించిన వారికే ఆ అనుభూతి తెలుస్తోంది. గోవుల గొప్పతనం గురించి మన వేదాలు చెబుతూనే ఉన్నాయి. 'గావో విశ్వస్య మాతర:' అంటే 'ఆవులు విశ్వానికే తల్లి' అని అర్థం. ఈ సూక్తిని మనం నిజం చేసుకోవాల్సిన అవసరం ఉంది. గోవులు కేవలం పాలను మాత్రమే కాకుండా, వాటి శ్వాస, ఉచ్ఛ్వాసల మధ్య గడిపే సమయం మనిషిలోని సగం ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు' అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

### గోవుల స్వేచ్ఛకు ఇబ్బంది..

'ఎప్పుడూ అధికారిక కార్యక్రమాలతో ప్రధాని మోదీ బిజీగా ఉంటారు. అయితే ప్రధాని తన నివాసంలో గోవులను పెంచుకుంటూ, వాటితో గడిపే సమయంతో మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుంటున్నాన నాకు చెప్పారు. ఇది గోవుల ప్రాముఖ్యతకు ఒక మంచి ఉదాహరణ. దురదృష్టవశాత్తూ, వ్యవసాయ క్షేత్రాలు, భూకమతాలు తగ్గిపోవడంతో గోవుల స్వేచ్ఛకు ఇబ్బందులు వస్తున్నాయి. ఒకప్పుడు పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరిగేవి. ఇప్పుడు ఇరుకు స్థలంలో కట్టేస్తున్నారు. గోశాలల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. వాటికి కావాల్సినంత స్వేచ్ఛ, ఆనందం లేకుండా పోయింది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### గోవుల నెయ్యిని ఉపయోగిస్తా..

'గోవుల రక్షణ కేవలం గో పరిరక్షకుల బాధ్యత మాత్రమే కాదని.. సమాజం మొత్తం ఆ బాధ్యత తీసుకోవాలి. గోవుల ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి చాలామందికి తెలియదు. నేను స్వయంగా గోవుల నెయ్యిని ఉపయోగిస్తాను. ఆశ్చర్యకరంగా, సౌదీ అరేబియా లాంటి దేశాలు కూడా మన గోవుల ఉత్పత్తులను వాడుతున్నాయి. అంతేకాకుండా, గోవుల వ్యర్థాలతో వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని పెంచుతున్నాయి. ఈ రోజు గో సేవ విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమంలో, తల్లిదండ్రులను, వారి పిల్లలను భాగస్వామ్యం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఇది రాబోయే తరాలకు గో సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మన గోమాతకు ఇంతటి ప్రాధాన్యత ఉందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలి' అని కిషన్‌రెడ్డి సూచించారు.

## చాదర్‌ఘాట్ కాల్పుల ఘటనపై డీజీపీ కీలక వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి: నిందితుడు సయ్యద్ ఒమర్ అన్సారీపై 22 కేసులు ఉన్నాయని స్పష్టం చేశారు. కలపథర్ పరిధిలో ఒమర్ అన్సారీపై రౌడీ షీట్ ఉందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ధైర్యసాహసాలు కనబరిచిన డీసీపీ, గన్‌మెన్ ఆర్యోగ్య పరిస్థితిని తాను తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఇద్దరు అధికారులు రేపు డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నిందితుడు ఒమర్ అన్సారీ బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగిందని.. ఇతని ఆరోగ్య పరిస్థితి కూడా నిలకడగా ఉందని చెప్పారు. డీసీపీ సౌత్ జోన్ నేతృత్వంలో ఈ కేసుతో సంబంధం ఉన్న ఆటో డ్రైవర్, మరొక వ్యక్తిని పట్టుకోవడానికి పోలీస్ బృందాలు పని చేస్తున్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. కొన్ని ఆధారాలు కూడా లభించాయన్నారు. ఇటీవల ఒమర్ కదలికలు, అతనికి ఉన్న పరిచాయలపై ఆరా తిస్తున్నామని.. విజబుల్ పోలీసింగ్ కూడా పెంచామని వివరించారు. నగర ప్రజలెవ్వరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని.. పోలీసులు ఎప్పుడూ రక్షణగా ఉంటారని ధైర్యం చెప్పారు. రౌడీ షీటర్ లు, దొంగల పట్ల ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. మొబైల్ స్నాచింగ్ గ్యాంగ్స్ పై కూడా నిఘా పటిష్టం చేశామని సజ్జనార్ అన్నారు. డీసీపీ చైతన్య కుమార్ కు మెడ భాగంలో గాయాలు ఉన్నాయిని.. గన్ మెన్ మూర్తికి కాలికి గాయం అయిందని చెప్పారు. డ్రైవర్ సందీప్ అప్రమత్తంగా ఉండి కీలక పాత్ర పోషించారని అభినందించారు. డీసీపీ చైతన్య, మూర్తి, డ్రైవర్ సందీప్ ముగ్గురు ధైర్యసాహసాలు చూపారని కొనియాడారు. ఐదు పోలీసు బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఈ కాల్పుల ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఆల్ ఇండియా మజ్లిస్ ఇ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ డిమాండ్ చేసింది. ఆసుపత్రిలో అన్సారీని %లూ×వీ×వీ% బహదూర్‌పురా మొహమ్మద్ ముబీన్ పరామర్శించారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్వతంత్ర విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని అన్నారు. ఏం జరిగిందో దానిపై దర్యాప్తు చేయాలని.. నిజమైన వాస్తవాలను బయటకు తీసుకురావడానికి స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి: జూబ్లీహిల్స్ జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని తుమ్మల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత విమర్శించారు. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలని కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో టీవీలు, పేపర్లు పెట్టుకొని తప్పుడు వార్తలు రాస్తున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తప్పుడు వార్తలు నమ్మొద్దని చెప్పారు. రూ. లక్షల కోట్ల అప్పులు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ తెచ్చిన రూ. 8 లక్షల కోట్ల అప్పుతో నెలకు రూ.6,500 కోట్లు వడ్డీలకే పోతున్నాయన్నారు. అడ్డగోలుగా దోచుకుని ప్రజల మీద అప్పులు వడ్డీల బారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ఎక్కడ సంక్షేమ ఆగకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ మూడేళ్లే కాదు వచ్చే ఐదేళ్లు కూడా ప్రభుత్వం తమదేనన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం మీ ఓటుతో తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా నవీన్ యాదవ్ కు మద్దతుగా బోరబండలోని మధురానగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

# బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది.. కవిత ఎమోషనల్

-మొదటిపేజీ తరువాయి: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలోని యంచ గ్రామంలో ముంపు ప్రాంతాలను చూశామని చెప్పుకొచ్చారు కవిత.

### రైతులు దగా పడ్డారు..

అన్నదాతలకి ఎకరానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న రైతులు దగా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం మంది రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ మరోసారి ఆలోచించాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో అన్నదాతలు ఒక్కో క్వింటాకు రూ.700 నష్టపోయారని వాపోయారు. ధాన్యం తడిసి చెడిపోయిందని తెలిపారు కవిత. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొక్కజొన్న, వరికి వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో బీజేపీ ఎంపీ ఉన్నా లేనట్లేనని ఎద్దేవా చేశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జిని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జి విషయంలో కేసీఆర్ హయాంలో తమపై ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేయకుండా ఇప్పుడూ ఎవరూ అడ్డు పడుతున్నారని కవిత ప్రశ్నించారు.

### పట్టాలు వెంటనే ఇవ్వాలి..

నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు తెలంగాణ జాగృతి జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో పోడు భూముల బాధిత రైతు ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు కవిత. అటవీశాఖ అధికారులు గడ్డి మందు కొట్టిన ప్రకాష్ పొలాన్ని పరిశీలించారు. చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేయడం సరికాదని పేర్కొన్నారు. రైతు ప్రకాష్ కుటుంబానికి పంట పరిహారాన్ని కలెక్టర్ వెంటనే చెల్లించాని డిమాండ్ చేశారు. పట్టాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు. మంచిప్ప రిజర్వాయర్ ముంపు తగ్గిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ముంపు గ్రామాల పోడు భూములకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అత్యుత్సాహంతో ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతులను వేధించడం తగదని కవిత పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

-మొదటిపేజీ తరువాయి: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఈ ప్రాంతానికి అభివృద్ధి దూరం చేసిందని అన్నారు. ఇక్కడ మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న నీటి సమస్య ఏర్పడిందని, గుండాయిజంతో రాజకీయం నడిపి పోలీసులను పెట్టి ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మన సమస్యలు పరిష్కారం అవుతున్నాయి, నీటి సమస్యలకు చెక్ పెట్టాం. హైదరాబాద్ కి మరింత తాగు నీటిని తీసుకురావడానికి పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగాల భర్తీ ఇలా ఎన్నో పథకాలు చేపట్టామని తెలిపారు. పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలిచిందని, అక్కడి ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, అక్కడ గెలిచిన ఎమ్మెల్యే గణేష్ నాయకత్వంలో నియోజకవర్గంలో మంచి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నవీన్ యాదవ్ విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లలో ఉత్సాహం నింపుతున్న మంత్రి సీతక్క ప్రచారం

-మొదటిపేజీ తరువాయి: అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని సీతక్క ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. మధురానగర్‌లో స్ట్రీట్ కార్నర్ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మూడుసార్లు అవతలి పార్టీకి ఓటేస్తే ఇక్కడ ఒరిగిందేమీ లేదు ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు వచ్చాయి. దీనివల్ల ఇక్కడ అనేక కాలనీలు నిర్మించారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా పేదలకు ఉద్యోగాలు రాలేదు. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఉచితంగా సన్నబియ్యం పంపిణీ, ఉచిత రవాణా, ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని లోన్లు, ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల తర్వాత ఈ నియోజకవర్గంలో కూడా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. మూడుసార్లు మాగంటిని గెలిపించిన ఉపయోగం లేదు. ఈసారి గల్లీ బిడ్డ నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇవ్వండని మంత్రి ప్రజలను కోరారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది, అందుకే అభివృద్ధి కాంగ్రెస్కు సాధ్యం. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇళ్లు కావాలంటే, ఉచిత విద్యుత్ కావాలంటే, సన్న బియ్యం కావాలంటే చేతి గుర్తుకే ఓటేయండని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్‌ను ఆశీర్వదిస్తే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి వేగవంతం అవుతుందని సీతక్క హామీ ఇచ్చారు. సీతక్క ప్రచారంతో కాంగ్రెస్ క్యాడర్ లో జోష్ పెరుగుతుంది. ఉదయం 8 గంటలకే ప్రచారం ప్రారంభించి గల్లీలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తున్నారూ. ఎంతో ఓపిగ్గా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్కు ఓటు వేయాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు. ఒక జూబ్లీహిల్స్ హోటల్ సైతం సీతక్కను అక్కున చేర్చుకుంటున్నారు. తమ ఇండ్లలోకి ఆప్యాయంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ కే ఓటేస్తామని హామీ ఇస్తున్నారు.

# కారు కావాలా? బుల్డోజర్ కావాలా?

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ హోటల్స్ కార్మిక యూనియన్ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. పలువురు హోటళ్ల కార్మిక నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. హోటల్‌లో పనిచేసే కార్మికులు బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చారని.. బీఆర్ఎస్ హయాంలో వీరికి ఎలాంటి ఇబ్బంది కలిగించలేదని గుర్తుచేశారు. మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి బిడ్డ బయటకు వచ్చి తుపాకీ ఇచ్చింది రేవంత్ రెడ్డి, రోహిన్ రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్త తుపాకీ ఇచ్చారని పోలీసులే అంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో పరిపాలన రౌడీ షీటర్ల పాలన అయిందన్నారు. తుపాకీ రోహిన్ రెడ్డి పెట్టారా? సుమంత్ పెట్టారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అలీబాబా దొంగల ముఠాల పాలన తయారైందని దుయ్యబట్టారు. లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని ఆరోపించారు. ఎవరికి చెప్పలేక మంచి ఐఏఎస్ రాజీనామా చేశారని తెలిపారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్ లోపల కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదన్నారు. రెండేళ్లలో రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని కాంగ్రెస్ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీల్లో కాంగ్రెస్ అరాస్ పాట పాడిందన్నారు. రేవంత్ రెడ్డి తిన్న తిట్లు దేశంలో ఏ ముఖ్యమంత్రి తినలేదన్నారు. హైడ్రాలో పేదవాళ్లకు మాత్రమే రూల్స్ ఉంటాయని.. పెద్దవాళ్లకు రూల్స్ ఉండవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చురుకు పెట్టాలన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణకు లాభం చేసే తీర్పు ప్రజలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి కుటుంబం, తమ్ముళ్లు, మంత్రులు దోచుకోవడంపై దృష్టి పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చరిత్ర ప్రజలకు తెలుసని చెప్పారు. రౌడీషీటర్లను, నేరచరిత్ర ఉన్నవాళ్ళను, బెదిరింపులకు పాల్పడే వాళ్ళను గెలిపిస్తారా? అని అడిగారు. కారు కావాలా? బుల్డోజర్ కావాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బుల్డోజర్ మీ ఇంటికి వస్తుందని చెప్పారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా? అని వ్యాఖ్యానించారు. రాబందు ప్రభుత్వం పోవాలని.. కేసీఆర్ రైతు ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని.. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని అన్నారు. కేసీఆర్‌ను మరోసారి సీఎం చేసే అవకాశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతోనే వచ్చిందని చెప్పారు.

## మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే..

-మొదటిపేజీ తరువాయి: మూసీని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని ఉద్ఘాటించారు. మసిపూసి మారేడుకాయ చేసి మెట్రోఫేస్-2 ప్రాజెక్టు పనులని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. కవిత వాస్తవాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కవిత భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేశారు. డీసీసీల నియామకం సమర్థవంతంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. కొన్ని జిల్లాల్లో డీసీసీ పదవులకు 30 మందికి పైగా అభ్యర్థన పెట్టుకున్నారని తెలిపారు. నిన్న కేసీ వేణుగోపాల్‌తో జూబ్లీహిల్స్ ఎన్నికలు, డీసీసీ ఎంపికపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి కూడా డీసీసీ పదవికి దరఖాస్తు చేశారనే సమాచారం తనకు ఉందని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్యామిలీ 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నారని నొక్కిచెప్పారు. కొన్ని చోట్ల సమర్థవంతులు, అనుభవం ఉన్న వారికి డీసీసీ పదవి ఇవ్వొచ్చని తెలిపారు. ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేల పదవి అనేది డీసీసీకి అడ్డంకి కాదని స్పష్టం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఐఏఎస్ అధికారి రిజ్వీ ఎవరైనా ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని సూచించారు. హాలోగ్రామ్ టెండర్లు పదేళ్లుగా ఒకటే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇచ్చారో అధికారి రిజ్వీ సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

# తెలంగాణలోనూ సర్

-మొదటిపేజీ తరువాయి: ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల కమిషన్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చించినట్టు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో ఎస్ఐఆర్‌ను నిర్వహించనున్నట్టు చెప్పారు. నవంబర్ ఒకటిన నిర్వహించనున్న సమీక్షా సమావేశం వరకు సర్‌కు సంబంధించి అన్ని పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హ సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిదే విజయం

**-డాక్టర్ కొరదాల నరేష్**

**కూకట్‌పల్లి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కోరదాల నరేష్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సుల్తాన్ నగర్ (కోయినూరు బస్తి) తదితర ప్రాంతాల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా ఇంటింటికీ వెళ్లి



విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ, ఉపఎన్నిక ప్రచారంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారని, నియోజకవర్గంలో బిజెపి విజయానికి అనుకూల పవనాలు బలంగా వీస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాష్ట్ర నాయకులు ఎల్.నరేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ.గోపాల్ రావు, బీజేవైఎం నాయకులు ఏ.సాయికుమార్, ఎర్రగడ్డ డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయకుమార్, బూత్ అధ్యక్షులు మల్లేష్, రాజు, మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్లలో డ్రైనేజ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి

**-గ్రామ కాంగ్రెస్ నేతలు పరిశీలన**

**అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో అర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు ప్రజల సౌకర్యం కోసం ఎంతో ఉపయుక్తంగా ఉండనున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనుల పురోగతిని పరిశీలించారు. పనుల నాణ్యతను, మట్టిపనులు, సిమెంట్ కట్టడాల బలాన్ని



స్వయంగా తనిఖీ చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన వారు, “డ్రైనేజ్ వ్యవస్థ పూర్తవగానే గ్రామంలో నీరు నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది” అని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు పనులు సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. పరిశీలన కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన తెగకు చెందిన 111 నూతన దంపతుల వివాహం వేడుకకు హాజరైన



**-రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ,**
**-హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిన్ మాధవి దేవి,**
**-హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**
**-అఖిల భారత వనవాసి కళ్యాణ పరిషత్ అధికారి రామచంద్రయ్య, వెంకటేశ్వరరావు దేశ్ పాండేహెచ్ కే నాగు**



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 26 :-**

వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చెంచు గిరిజన తెగకు చెందిన 111 నూతన దంపతుల వివాహం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ, హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిన్ శ్రీ మాధవి దేవి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, అఖిల భారత వనవాసి కళ్యాణ పరిషత్ అధికారి రామచంద్రయ్య, వెంకటేశ్వరరావు దేశ్ పాండే హెచ్ కే నాగు, ఆదిత్య పరాశర స్వామి,



రేఖ నాగర్ ఇండోర్ ముఖ్య అతిథుల సమక్షంలో తొడసం కైలాస్ మాస్టర్ రచించిన “సోభత ఖడి” సుందరకాండ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుండి పంద్రం శంకర్ అద్వకేట్ , ఆదిలాబాద్ జిల్లా సంఘటన మంత్రి తొడసం అజయ్ , ఆదిలాబాద్ ప్రఖండ ప్రముఖ్ అర్క గణేష్, వైజాపూర్ గ్రామవాసి మడవి మహేందర్ తొడసం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ కమిషనర్‌పై గ్రీన్ హిల్స్ వాసుల ఆగ్రహ జ్వాలలు

**-సీసీ రోడ్డుకై నెలల తరబడి విన్నపాలు**
**-అధికారులు చెవికొరవని ధోరణి**
**-పన్నులు వసూలు చేసేప్పుడు వేగం**
**-ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం!**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:**

దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ వాసుల తమ కాలనీలలో రోడ్డు కోసం దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. నెలల తరబడి సీసీ రోడ్డుకై మున్సిపల్ కార్యాలయ చుట్టూ తిరుగుతూ వినతులు, లేఖలు, ఫిర్యాదులు చేసినా అధికారులు గానీ, కమిషనర్ గానీ ఒక్కసారి కూడా స్పందించకపోవడంతో కాలనీ వాసులు ఆగ్రహంతో మున్సిపల్ కార్యాలయంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన వారు “కమిషనర్ డౌన్ డౌన్”, “ప్రజల పట్ల నిర్లక్ష్యం మానుకో”, “మాకు రోడ్ కావాలి” అంటూ ఆగ్రహ నినాదాలు చేశారు. కాలనీ ప్రధాన వీధులు వర్షాలు కురిసినప్పుడల్లా చిత్తడిగా మారి, పిల్లలు, వృద్ధులు, పెద్దలు తేడా లేకుండా రాకపోకలకు తీవ్ర



అంతరాయం ఏర్పడుతుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రతి నెలా పన్నులు, వాటర్ బిల్లులు, హౌస్ ట్యాక్స్ వసూలు చేసేటప్పుడు అధికారులు తలుపు తట్టేంత వేగంగా వస్తారు. కానీ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం మున్సిపాలిటీకి చలనం లేదు” అంటూ కాలనీ వాసులు మండిపడ్డారు. పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న ఏఈ సురేందర్‌పై కూడా వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు లబ్ధిదారుల కాలనీల్లో వెంటనే పనులు చేపడుతూ, తమ కాలనీల్లో మాత్రం ఏ పని ప్రారంభించలేదని ఆరోపించారు. “కమిషనర్ కి కాసుల వేటలో ఉన్న శ్రద్ధ కార్యాలయంలో ప్రజల సమస్యలపై ఉండదా? ప్రజల



సమస్యలు పట్టించుకోరా?” అంటూ ప్రశ్నించారు. సీసీ రోడ్ సమస్య పరిష్కరించేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయం ఎదుట, హైదరాబాదు జీఎచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను విస్మరించే అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు హెచ్చరించారు. “మాకు రోడ్ కావాలి, వాగ్దానాలు కాదు” అని కాలనీ వాసులు గట్టిగా నినదిస్తూ, సమస్య పరిష్కారం దాకా ఆందోళన కొనసాగుతుందన్నారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**-క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26**

జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది.ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు.టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టి నిర్ణీత 12 ఓవర్లకు 90 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 91 పరుగులు చేసి విజయం సాధించింది.అనంతరం విన్నర్,రన్నర్ జట్టుకు ట్రోఫీ లను,జట్టు సభ్యులకు మెమెంటోలు, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్



అవార్డులు ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు,మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని మీడియా,పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారన్నారు.ప్రెస్,పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం ఒకసారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు ,జగిత్యాల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాస్ రావు, సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అజీజ్, మల్లారెడ్డి, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు అనిల్ కుమార్ ,రామ్ నరసింహ రెడ్డి,సురేష్,రవి,కరుణాకర్, ఆర్ ఐ లు సైదులు, వేణు, ఎస్.ఐ లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అచన్పల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సైకిల్ పై ర్యాలీ తీసిన బోధన్ పోలీసులు



**తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్.26**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అమరవీరుల సంస్కరణ దినోత్సవ0 ఘనంగా నిర్వహించారు బోధన్ పట్టణంలోని ఆచంపల్లి బైపాస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బోధన్ డివిజన్ పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు అమరులైన వారి త్యాగాలను స్మరించుకొని నివాళులర్పించారు. ఈనెల 28వ తారీఖున బోధన్ పట్టణంలోని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు ఇట్టి రక్తదాన కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున వచి రక్తదానం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వెంకటనారాయణ రూరల్ శ్రీ విజయబాబు రూరల్ ఎస్సై మచ్చుందర్ రెడ్డి చంద్రమోహన్ రవి పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల పట్టుదల, ఓర్పు, సహనం సమాజానికి ఆదర్శం

**ఎస్సై తులసీ రాం**



**వాంకిడి, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలో పోలిస్ సంస్మరణ దినం సందర్భంగా ఎస్సై తులసీ రాం ఆధ్వర్యంలో శనివారం రాత్రి బస్టాండ్ ప్రాంతంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటూ వీరమరణం పొందిన పోలీసు సోదరులను స్మరించారు. పోలీసుల పట్టుదల, ఓర్పు, సహనం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా దేశవ్యాప్తంగా పాటిస్తారని ఎస్సై అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాలి సంక్షేమ అధ్యక్షులు సండే వాసు ఉప సర్పంచ్ పెంటు, వ్యాపారులు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

## పేకాట స్థావరాల పైన దాడి చేసిన జహీరాబాద్ టౌన్ ఎస్ఐ



**జహీరాబాద్‌నియోజకవర్గం,తెలంగాణ పత్రిక అక్టోబర్ 26,**

జహీరాబాద్ పట్టణ పోలీసులు నిన్న అనగా తేది :25.10.2025 నాడు జహీరాబాద్ పరిదిలో పేకాట స్థావరంపై దాడి చేసి నాలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 9,020/- నగదు, మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు, జహీరాబాద్ పరిదిలో బాగారెడ్డి పల్లి తాండూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద 4 వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. దీంతో జహీరాబాద్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వినయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిత్య చర్య తిసుకుంటారని తెలిపారు.కె. వినయ్ కుమార్ ఎస్.ఐ. జహీరాబాద్ టౌన్ పీయస్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన...

**-రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్**



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 26 :-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ప్రిన్సిపాల్ కదం సుదర్శన్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్

## ఏండ్లు గడుస్తున్న అందని ఇంకుడు గుంత బిల్లులు

( రేగోడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: )



ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే ప్రభుత్వం 12000 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రతి ఒక్క ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అధికారులు పదేపదే ఆదేశాలు ఇచ్చారు అధికారుల సూచనల మేరకు ఇంకుడు గుంత నిర్మించుకుని ఏళ్లు గడుస్తున్నప్పటికీ తనకు ఇంకా ఇప్పటికి ఒక్క రూపాయి కూడా అందలేదని ఇంకుడు గుంత నిర్మించుకున్న లబ్ధిదారులు తూర్పు మానేయ్యా అన్నారు, ఎన్నోసార్లు ఉపాధి హామీ కార్యాలయం కు వెళ్లి అడుగుతే వారంలో వస్తాయి పది రోజులో వస్తాయి అంటున్నారు తప్ప ఇప్పటికీ రెండు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ బిల్లులు మాత్రం రావడం లేదని అని తూర్పు మానేయ అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమో అధికారుల అలసత్వ మో కానీ లబ్ధిదారులకు బిల్లులు మాత్రం అందడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంకుడు గుంత నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## అకాల వర్షం అపార నష్టం..



మల్లాపూర్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని గ్రామాల్లో రైతులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు పంట చేతికి వచ్చిన సమయంలో అధిక వర్షాలు రైతులకు అపార నష్టం కలిగిస్తుంది. భారీ వర్షాల కారణంగా అన్ని పంటల దిగుబడి తక్కువగానే వస్తుంది. దీనికి తోడుగా పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులకు తీవ్ర కష్టాల పాలవుతున్నారు. మొక్కలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి 15 రోజులు కావస్తున్నా కనీసం ఒక్క లోడు మక్కలైన తూకం వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. మండలానికి మక్కలకు ఒక్కటే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న దళారులు తక్కువ రేట్లకే మక్కలు కొనుగోలు చేస్తున్నారు. మక్కల కొనుగోలులో ప్రభుత్వం పెట్టే నిబంధనలు ఇటు భారీ వర్షాలతో రైతులను అయోమయానికి గురి చేస్తున్నాయి.

## శ్రీనివాసుల రెండు తెలుగు రాష్ట్రాల ఆత్మీయ సమ్మేళనం



మల్లాపూర్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ లో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ఆత్మీయ సమ్మేళనానికి మల్లాపూర్ మండల కేంద్రం నుండి శ్రీనివాస బృందం బయలుదేరినది. ఇట్టి కార్యక్రమం ద్వారా భవిష్యత్తు శ్రీనివాస సమ్మేళన ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం చర్చ, అలాగే అనాథ ఆశ్రమాలకు ఆర్థిక వితరణల, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పట్ల రెండు తెలుగు రాష్ట్రాల శ్రీనివాస నామధేయం ఉన్న వారందరూ ఒక మహత్తర కార్యక్రమాన్ని కరీంనగర్ లో నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి మల్లాపూర్ మండల కేంద్రం నుండి శ్రీనివాస బృందం బయలుదేరినది.

## వరంగల్ కమిషనరేట్లో 708 మంది రౌడీలు.



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 26

రాష్ట్రంలో రౌడీల దాడులు పెరుగుతుండడంతో అంతా అలర్ట్ అయ్యారు. వరంగల్ పోలీసు కమిషనరేట్లో రౌడీయిజంపై సిపి సన్ప్రైత్ సింగ్ దృష్టి పెట్టారు. కమిషనరేట్లో 708 మంది రౌడీలుండగా. వెస్టన్లో 144, సెంట్రల్ జోన్లో 302, ఈస్ట్ జోన్లో 262 మంది రౌడీలున్నారు. కొందరు ఖద్దరుకు మారగా, మరొకొందరు కబ్జాలపై కాలం వెళ్లదీస్తున్నారు. తాజాగా రౌడీయిజంపై ఉపేక్షించేదీ లేదని, కఠినంగా వ్యవహరించాలని సీపీ సిబ్బందికి ఆదేశించారు.

# మంచి మనసుతో సహాయం అందించారు

– భూంపల్లి బహుజన మిత్రులు

దుబ్బాక, అక్టోబర్26(తెలంగాణ పత్రిక):



అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి దుబ్బరాజయ్య గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు.ఈ విషయం తెలుసుకున్నబహుజన మిత్ర బృందం ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బహుజన మిత్రులు మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో కొంత ఈ సమాజానికి, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో బహుజన మిత్రులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

-ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక ):



పెండింగ్ లో ఉన్న 8 వేల 100 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా,దాదాపు 8 వేల 100 కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని,నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డాడు.పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబన్మెంట్,స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు.డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్,స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెల్స్ ఇవ్వమంటూ విద్యార్థలను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడప లేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారని,ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని,మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు.ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులేనని ఆవేదన చెందారు.డిగ్రీ,పీజీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు,మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికల్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు.ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని,విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పరిచాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందే తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అయిందన్నారు.సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్మెంట్,స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని గుర్తుకు తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుణవంత్,వీరపట్నం ఏబీవీపీ నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం

-బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక






ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని సెయింట్ ఆంటోనీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి తోడ్పాటుగా దానం చేయడం మంచి లక్షణమని అటువంటి దానాల్లో ప్రాణాలు కాపాడేంత శక్తివంతమైన రక్త దానం అంత్యంత శక్తివంతమైనది అని అనేక సంవత్సరాలుగా సమాజానికి తోడ్పాటు అందించేలా ముందుకు సాగుతున్న ఆంటోనీస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాంగిర్ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ చేసిన అభివృద్ధితో మాగంటి సునీతమ్మ గెలుపు కాయం

-ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కొరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ 294,295,296 పోలింగ్ భూత్ లో ఇంట్టింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీ హిల్స్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరుతూ ఇంటింటి ఓట్ల వెరిఫికేషన్ చేయడం జరిగింది . ఈ ప్రచారంలో భూత్ ఇంచార్జిలు ఎదుల కొండల్ రెడ్డి, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, కోకొండ జగన్, శ్యాం, బంటి, స్థానిక నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తుందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. ఈ మేరకు ఆదివారంకామారెడ్డి జిల్లా గాంధారిమండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పలు అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ గంధారి పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన కొత్త మరుగుదొడ్లను. ప్రారంభించారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు తమ సొంత నిధులతో రూ.9 లక్షలుకేటాయించారు. అదే పాఠశాలలో ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ ల్యాబ్ కొత్త కంప్యూటర్ ల్యాబ్ ను కూడా ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యలో మరింత అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. తరువాత 12 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకాంగ్రెస్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులుపాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధి పట్ల మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. గంధారి ప్రాంత అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు త్వరలో చేపడతాముఅని పేర్కొన్నారు.

# మధ్యాహ్నం భోజనం వర్కర్లకి పెండింగ్ బిల్లులు జీతాలు తక్షణమే విడుదల చేయాలి

-సిఐటియు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు

పినపాక,, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)

సి ఐ టి యు మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమావేశం శ్రామిక భవన్ లో జరిగింది సమావేశానికి అధ్యక్షురాలుగా శైలజ వహించగా ఈ సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయని నెలలు గడుస్తున్న జీతాలు వంట బిల్లులు నేటికి పడలేదని. కార్మికులు కిరాణా షాపుల దగ్గర అప్పులు చేస్తూ. సరుకులు తీసుకొస్తూ పిల్లలకి వడ్డిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారి



బిల్లులు పట్ల గాని వారి జీతాల విషయంలో గాని స్పందించట్లేదన్నారు తక్షణమే పెండింగ్ జీతాలు బిల్లులు విడుదల చేయాలని. వారికి వంట చేసే సమయంలో పొగ వల్ల. మరియు కంటిచూపు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని ప్రభుత్వం ఇన్సూరెన్స్ మరియు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు కొడిశాల రాములు మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత సి ఐ టి యు జిల్లా మహాసభలు మణుగూరు పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు పట్టణ ప్రజలు కార్మికులు అందరూ సహకారాలు అందించాలని మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు ఈ సమావేశంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ నాయకురాలు . డి రమాదేవి. ఎం మునెమ్మ. కే సరిత. సిహెచ్ విజయ.కృష్ణవేణి. లలిత. నాగరత్నం. మనీ.చంద్రమ్మ. పుష్ప. మనీ.చంద్రమ్మ.పుష్ప. జి సీత తదితరులు పాల్గొనారు.

# మున్సిపల్ ఎన్నికలపై ఆశావహుల గురి

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్‌లో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల తీరు. ఓవైపు స్థానిక సంస్థల ఎన్నికలు హైకోర్టు తీర్పు వాయిదా పడడంతో ఎటు తేల్చుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉన్న విషయం విధితమే. అయితే స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీల సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికలు ముగిశాక మున్సిపల్ ఎన్నికలు జరుగు తాయని ఆశించిన ఆశావహుల ఆశలపై హైకోర్టు నీళ్లు చల్లింది. అయినా మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు తమ ప్రయ త్నాలు మాత్రం వదులుకోలేకపోతున్నారు. తాము పోటీ చేయాలనుకుంటున్న వార్డుల్లో ఇప్పటినుండే



యువత, మహిళలతో పాటు కుల సంఘాల ప్రతినిధులను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. ప్రజలు ఏమి అడగకుండానే ఏ అవసరం వచ్చినా తామున్నామనే భరోసా కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలోని చాలా వార్డుల్లో వినాయక చవితి నుంచి మొదలుకొని ఇప్పటివరకు పలు రకాలుగా యువతను, మహిళలను ఆకట్టుకునేలా తమ ప్రయత్నాలు ముమ్మరంగా చేశారు. యువజన సంఘాలు, గణేష్ మండపాలు, దుర్గామాత ఉత్సవ సమితిలకు విగ్రహాలు ఇప్పిస్తూ యువతను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం మహిళలకి గాజులు, చీరలు పెట్టుకుని దావత్ లు చేసుకునే ట్రెండ్ నడుస్తుండడంతో దాన్ని కూడా ఫాలో అవుతున్నారు. చాలా మంది ఆశావహులు మహిళలకు గాజులు కొనివ్వడం, చీరలు బహూకరించడం తో పాటు వివిధ ఆలయాల వద్దకు తీసుకువెళ్లి వారికి దావతులు కూడా ఇస్తున్నారు. అయితే వీరి అత్యుత్సాహం ఎన్నికల్లో ఏ మేరకు సత్ఫలితాలు వస్తాయని ఎదురుచూస్తున్నారు.

# రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటాం

-సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలైన కిషన్ దాస్ పేట, కోరుట్ల పేట కొనుగోలు సందర్శించి, నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసాను అందించారు, ఏ రైతు కూడా అధైర్య పడవద్దు ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు



చేసే లా మీ వెంట ఉంటామని రైతులకు భరోసానందించారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహ రెడ్డి రైతులు : మేడిపల్లి భూపాల్, సడిమెల రాజం, గూడ పద్మా రెడ్డి, తాడ శ్రీనివాస్ రెడ్డి, సురభి వెంకట రామారావు, గూడూరి విభాకర్ రావు, రాజిరెడ్డి, బాధ రమేష్, సల్వాలా శ్రీనివాస్, సిరిసిల్ల దేవయ్య, దీటి నర్సయ్య, అల్లం నారాయణ, కటకం నారాయణ, దేవయ్య, నేవురి జగన్ రెడ్డి, మద్దుల రవీందర్ రెడ్డి

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు




ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు,అని అన్నారు. తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుందిఅని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు వెంకట్ గౌడ్ మోతి రామ్ నాయక్ కొత్త నరసింహులు ముధం అరుణ్ కుమార్ దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

-బాబాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారాజంపేట మండలం జోగురకుంట తండ కాట్రావత్ సుభాష్ పైన ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలి. హత్యకు పాల్పడిన సుభాష్ ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మనాయక్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పనిపద్మ ,జిల్లా కార్యదర్శి కొత్తనరసింహ పరామర్శించారు. వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల ఆగడాలను వెంటనే అరికట్టాలని సుభాష్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు సుభాష్ ను నాలుగు సంవత్సరాల నుండి టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి కొట్టకున్న అనే పేరుతోనాలుగు సార్లు కేసులు పెట్టి ఫారెస్ట్ అధికారి బాబా కుట్రపన్ని కేసులు బనాయిస్తున్నాడని దానితో బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 30 సంవత్సరాల క్రితం



తాత తండ్రులతో సాగు చేస్తున్న భూమిని సాగు చేస్తున్నాడని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో ఏడుగురు మీద కేసులు పెట్టి బనయించారు పోలీస్టేషన్లో టక్కర్లను తీసుకుపోయి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. నిరుపేద గిరిజనుడైన ఇప్పటికీ గుడిసెలో నివసిస్తూ జీవిస్తున్నాడు. ఎస్సై కానిస్టేబుల్ రమేష్ దాడికి పాల్పడడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసులు పెట్టినప్పుడల్లా వేలల్లో లంచం అడుగుతూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్లో చావు బతుకుల మధ్య మూడు రోజులు ఉన్నాడు ప్రైవేటు వైద్యం అందించకుండా ప్రభుత్వ వైద్యం అందించి తన ఆరోగ్యానికి పూర్తిగా నయం చేయ లేకుండా బయటికి తీసుకొచ్చారు. ఫారెస్ట్ అధికారి బాబా చనిపోయిన పరవాలేదు మందు తాగమని ఎద్దేవా చేస్తూ అంగిని చింపి పారేసి విపరీతంగా కొట్టడానికి ప్రయత్నం చేశారు. ప్రమోషన్ వస్తుందని పేరుతో గిరిజనులపై దాడికి దిగుతున్నారని గ్రామ పెద్దలు అంటున్నారు. బాబాపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. సుభాష్ కి ఒక బాబు ఒక అమ్మాయి ఉన్నారని వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు అన్నారు. తండాలో ఇల్లు కట్టనివ్వకుండా రోడ్డు వేయనీయకుండా మంచి నీళు సరఫరా చేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాట్రావత రవి, వినోద్ భాస్కర్, జయరాం, ముని, మౌనిక, గన్యా ,శాంతి రవి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గ్రామంలో ప్రతి ఇంటికి వివాహ పత్రిక అందజేత



కామారెడ్డి ,అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి రజని - సుభాష్ రెడ్డి కుమారుడు నిహాంత్ రెడ్డి- హర్షిత వివాహము నవంబర్ 7 శంషాబాద్ హైదరాబాదులో జరిగే వివాహ పత్రికను జనగామ గ్రామంలో ఆదివారం ఇంటింటికి అందజేశారు. వివాహ పత్రికతో పాటు చీరలను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్, సైదు గారి అశోక్ గౌడ్, జీవన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిద్ధ రామ్ రెడ్డి,బోదాసు సాయి,నీల స్వామి, అంకన్నగారి సుమన్ గౌడ్, పిఆర్పి పాత స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి , అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దుబ్బాక మండలం లచ్చాపేట్ తిరుమల ఫంక్షన్ హాల్ లో దోమకొండ మండల వ్యవసాయ అధికారి మణిదీపిక -రాజ గౌడ్ ల వివాహం వైభావంగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ దోమకొండ మాజీ జెడ్పిటీసీ తీగల తిరుమల్ గౌడ్ లు హాజరయ్యారు.నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో దోమకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, ఆడెంశంకర్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకులు తిరుమలరావు ప్రథమ వర్ధంతి

-నివాళులర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సాయి జన్ శేకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

బి ఆర్ ఎస్ పార్టీ దివంగత యువ నేత తిరుమల్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వి ఎస్ టీ కాలనీలోని వారి నివాసంలో జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొని తిరుమల్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ తిరుమల్ పార్టీకి ఎంతగానో సేవ చేశారని ఇప్పుడు తిరుమల్ లేని లోటు వారి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమల్ అన్న వాసు కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ మైదానం శుభ్రం చేయించిన కాంగ్రెస్ నాయకుడు



భిక్కనూర్, అక్టోబర్ 26, ( తెలంగాణ దినపత్రిక )

భిక్కనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా క్రీడాకారులు శిక్షణ చేస్తున్నారు అందులో భాగంగా వారికి సహాయ అర్థం పట్టణానికి చెందిన శ్రీ రామ్ వెంకటేష్ క్రీడ మైదానాన్ని శుభ్రం చేయించారు. క్రీడాకారులకు అనుగుణంగా ట్రాక్టర్ తో మైదానాన్ని చదివి చేయించడం జరిగింది. భిక్కనూరు మండల కేంద్రం నుండి అథ్లెటిక్ పోటీలలో రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు వెళుతుండడం శుభసూచకం వాళ్లకు ప్రోత్సాహకరంగా ఉంటుందని క్రీడా మైదానాన్ని చదివిన చేయించారు. క్రీడాకారులకు సహకరించి మైదానాన్ని శుభ్రం చేయించినందుకుగాను శ్రీరామ్ వెంకటేష్ కి క్రీడాకారులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే జగదీశ్వర్ రెడ్డి మిత్ర బృందం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గం0 కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ఉప్పల్లో జరిగిన జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే జగదీశ్వర్ రెడ్డి కాసిం నాగరాజు కిషోర్ మల్లేష్ చోటు శ్రీను గోవర్ధన్ రెడ్డి యాదవులు పాల్గొని మందముల పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఆఫ్రికాలో మృతి చెందిన యువకుడి మృతదేహం స్వగ్రామం చేరిక

భిక్నూర్, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక )



భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం సౌత్ ఆఫ్రికాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. బతుకుతెరువు కోసం సౌత్ ఆఫ్రికా కు వెళ్లి బోర్ డ్రిల్లింగ్ ఆపరేటర్ గా పనిచేస్తుండేవాడు. అతని మృతదేహం స్వగ్రామానికి చేరడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహానికి ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

-సిపిఐ సహాయ కార్యదర్శి సిర్రా దేవేందర్

-ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 26 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల ఏఐటీయూసీ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మాతృమూర్తి ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు విషయాన్ని తెలుసుకుని వారిని పరామర్శించేందుకు సిపిఐ సహాయ కార్యదర్శి సిర్రా దేవేందర్ అలాగే ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు పరామర్శించడం జరిగింది.

## సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తులు...

-బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 26

కడ్తాల్ మండలం ఏక్వాయి పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో కర్కలపహాడ్ గ్రామం మెయిన్ రోడ్డు నుండి ఏక్వాయిపల్లి గ్రామం వరకు వరకు రోడ్డు మరమ్మతులు చేయించారు. ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన వాహనదారులకు ప్రయాణికులు ప్రమాదకరంగా మారాయి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు మహేష్ యాదవ్ తన సొంత డబ్బులతో జేసీబీని ఏర్పాటు చేసి చెట్లను తొలగించారు, ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డుపైన చెట్లు పెరగడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా ప్రభుత్వం స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు,యువకులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తర వంతు కృషి చేస్తున్న మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి , నరసింహ, సురేష్, చంటి, గణేష్ ,శేఖర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

-పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ .

-పశు సహాయకురాలు సంధ్య

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 26 :-

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని పశువైద్య అధికారి డాక్టర్ గోవింద నాయక్ రైతులను తెలిపారు . జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం కింద ప్రభుత్వం నెల రోజులపాటు ఉచిత గాలికుంటు



టీకాల కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజునా ఇచ్చోడ మండలంలోని జామిడి గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశు వైద్య సిబ్బంది రమేష్,శేఖర్,శ్రీనివాస్,గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

# బీసీ ఐక్యవేధిక గ్రామ కమిటీ ఎన్నిక

మంగపేట,అక్టోబర్26(తెలంగాణ పత్రిక)

బీసీ ఐక్యవేధిక మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధానకార్యదర్శి ఎగ్గడి అర్జున్ మరియు ముక్యులు కల్లాల రాంబాబు , తోట తిరుపతి, గాదె శ్రీనివాస్, రావులకొలను ఉజ్వల్ చారి అధ్యక్షతన మంగపేట లో బీసీ ఐక్యవేధిక గ్రామ కమిటీ వేయడం జరిగింది గ్రామ అధ్యక్షులుగా చల్లా రాంకి , ప్రధానకార్యదర్శిగా ఎర్రావుల రమేష్,ఉపాధ్యాక్షులు గా జవంగుల రవీంద్ర,చామకూరి కృష్ణ, మానుపల్లి వేణు, కార్యదర్శులుగా పుణ్యం భాస్కర్ లిక్కి రమేష్ రావుల రామస్వామి, సహాయ కార్యదర్శులుగా



దాగం శ్యామ్ చిప్ప లక్ష్మీపతి ప్రచార కార్యదర్శిగా మాదాసి సంతోష్ పానం గౌరయ్య కర్రే రాజు కోశాధికారిగా బద్ది రఘు వర్కింగ్ ప్రెసిడెంట్గా కొండపర్తి సారయ్య మీడియా ఇన్చార్జిగా చిప్ప నరేష్ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు పల్నాటి నరసయ్య తోట రమణ సలహాదారులుగా తోట తిరుపతి తునికి వీరరాఘవచారి నూనె లింగయ్య రావుల శ్రీను,కోడెపాక యాదగిరి, అక్కినపల్లి వెంకన్న,కోమరగిరి కేశవరావు ,యూత్ విభాగం గగ్గురి మహేష్, సభ్యులు గా బొల్లె శ్రీను తోగు నరసింహారావు బద్ది సంతోష్ ఎర్రగుల సమ్మయ్య బద్ది వసంత్ కుప్ప నవీన్ కోల ఉదయ్ తిప్పని శ్రావణ్ ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేస్తామని మంగపేట మండలం లో ఉన్నటువంటి బీసీ లు అందరూ ఈ కమిటీలకు సహకరించాలని కోరారు.

# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

-కామారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాములు డిమాండ్

కామారెడ్డి ,అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత ఆదివారం పెళ్లి కార్లతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు



ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వం ప్రతి గింజను కొనాల్సిందే

- సకాలం లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయక రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
- అకాల వర్షాలకు ధాన్యం తడిచి అరిగోస పడుతున్న రైతులు.
- హరీష్ రావు సూచన మేరకు మార్కెట్ ను సందర్శించి రైతు లతో మాట్లాడిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

ఇటీవల కురిసిన వర్షాలకు సిద్ది పేట మార్కెట్ యార్డులో ధాన్యం తడిచి రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి మార్కెట్ యార్డ్ ను ఆదివారం



సందర్శించి దాన్యాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇప్పటికే రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్ట పోతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం, హరీష్ రావు ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు రాలేదు అని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అకాల వర్షాలు పడి నేడు ధాన్యం తడిచి రైతులు



అరిగోస పడుతున్నారని... వెంటనే ప్రతి గింజ కొనాల్సిందే అని డిమాండ్ చేసారు. మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడి వేంటనే కొనుగోలు చేయాలనీ చెప్పారు. రైతులతో మాట్లాడారు. అధైర్య పడొద్దని మాజీ మంత్రి హరీష్ రావు,, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని... ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సంప్రదించాలని రైతు లను కోరారు. వెంటనే హరీష్ రావుకు తెలియజేసీ అధికారులతో మాట్లాడుతమని తెలిపారు.

# మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం







-50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసరాల సరుకులు అందజేసిన కామారెడ్డి వైద్యులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో కామారెడ్డి వైద్యులు డాక్టర్ షేక్ మక్బూల్ అలీ ఎండి అనస్తీసియా, డాక్టర్ షమీనా మహమ్మద్ ఎండి జనరల్ ఫిజీషియన్ లా కుమారుడు షేక్ జిసాన్ అలీ జన్మదినం సందర్భంగా వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేశారు. సుమారు 50 వేల రూపాయల విలువగల మందులు టానిక్స్ టాబ్లెట్లు వృద్ధులకు అందించారు దీనితోపాటు 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మక్బుల్ మాట్లాడుతూ మాకు చదువు చెప్పిన గురువు మల్లుగారి నర్సాగౌడ్ వృద్ధులకు అందిస్తున్న సేవా ఎంతో గొప్పదని నేను వారి శిష్యుడు కావడం ఆనందంగా ఉందన్నారు. కామారెడ్డి నుండి వచ్చి మా అభాగ్యుల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య సేవలు అందించే భాగ్యం కలిగించి మానవత్వాన్ని చాటినందుకు ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సాగౌడ్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## గీతంలో గస్టో-2025-26 అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో అంతర్-విశ్వవిద్యాలయ, అంతర్-కళాశాల క్రీడా పోటీలు "గస్టో-2025-26" పేరుతో ఈ నెల 29 నుండి 31 వరకు నిర్వహించనున్నది. వివిధ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల నుంచి ఉత్సాహభరితమైన విద్యార్థి అథ్లెట్లు గీతం క్రీడా వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. గస్టో-2025-26లో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, బాస్కెట్‌బాల్ వంటి ఉత్కంఠభరిత క్రీడా పోటీలు జరుగనున్నాయి. గత కొన్నేళ్లుగా గీతం నిర్వహిస్తున్న ఈ క్రీడా వేడుక అద్భుతమైన భాగస్వామ్యాన్ని ఆకర్షిస్తూ, క్యాంపస్‌ను నైపుణ్యం, సంకల్పం, క్రీడా స్ఫూర్తి యొక్క కేంద్రంగా మార్చింది. ఈ అథ్లెటిక్ మహోత్సవం యువతలో ఐక్యత, జట్టు కృషి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తి పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. మరిన్ని వివరాల కోసం: ధనిక్ - 85239 91718.

## భేల్ టౌన్షిప్‌లో కార్తీక వనబోజనాలు

- బెస్తగంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తి పూర్వక కార్యక్రమం




పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

భేల్ టౌన్షిప్ INTUC కార్యాలయంలో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వనబోజనాల కార్యక్రమం భక్తి పూర్వకంగా, ఆనంద భరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్తీక మాసం పవిత్రతను గుర్తుచేసుకుంటూ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా వన ప్రదేశంలో సమూహ భోజనాలు, భజనలు, హారతలతో కార్యక్రమాన్ని విశేషంగా జరిపారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో భెల్ బెస్త సంఘం అధ్యక్షులు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు రామచంద్రం, రాజ్‌కుమార్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్‌గా రజనీకాంత్



చిట్యాల, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక) :

తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా చింతల రజనీకాంత్ ను నియమించినట్లు రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, కైలాపూర్ గ్రామానికి చెందిన రజనీకాంత్ రైతు సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నందుకుగాను ఈనెల 25న జనగామలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు, ప్రతినిధుల సదస్సులో సంఘం రాష్ట్ర కో కన్వీనర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. అనంతరం రజినీకాంత్ మాట్లాడు తూ తన పైన నమ్మకంతో సంఘంలో రాష్ట్రస్థాయి పదవిని అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కు, ప్రతినిధులు మోధ శోభన్, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి న్యాయం జరిగేంతవరకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం స్వామినాథన్ సిఫార్సుల మేరకు పత్తి మద్దతు ధర రూ.10,075 లను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడులు. పలువురు పేకాట యువకులు అరెస్ట్.



రేగోడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు పోలీసుల కు వచ్చిన నమ్మదగిన సమాచారం వరకు రేగోడు పోలీసులు పేకాట స్థావరం పై రేగోడు పోలీసు దాడులు జరిపి 19 మంది పేకాట ఆడుతున్న యువకులను అరెస్ట్ చేశారు, వారి వద్ద ఉన్న రెండు లక్షల 19 నగదును స్వాధీన 0చేసుకున్నారు, నగదు తో పాటు కారు బైక్ ఆటోను స్వాధీనం చేసుకొని కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందని అల్లాదుర్గం సి ఐ రేణుక తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ పేకాట ఆడానికి స్థలం ఇచ్చిన ఆడే వారికి సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తా మన్నారు, పేకాట మోజులో పడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోవద్దని తెలిపారు యువకులందరూ క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. దాడులు జరిపిన వారిలో ఎస్సై పోచయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
- అమీన్పూర్ గ్రీన్ మెడోస్ కాలనీలో ఘనంగా రామాలయం భూమి పూజ కార్యక్రమం..

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



ప్రజలలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన రామాలయం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే రామాలయం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి , మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## ఆత్మీయంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం ప్రదర్శన

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



గీతం (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పరిధిలోని లలిత, ప్రదర్శన కళలు, మీడియా స్టడీస్ విభాగాలు సంయుక్తంగా "మహిషాసుర మర్ధినీ స్తోత్రం" యొక్క ఆత్మీయ ప్రదర్శనను నిర్వహించాయి. సమకాలీన సృజనాత్మకతతో శాస్త్రీయ భక్తిని మిళితం చేసిన ఈ ప్రదర్శన గీతం విద్యార్థుల కళాత్మక ప్రతిభకు నిదర్శనమైంది. బీఏ, బీబీఏ, సీఎస్ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు సుచి పాండే, శ్వేతశ్రీ, నాగభూషిత, సాయి లేఖన, విశ్వజనని, వర్ష సత్యనారాయణ, అభ్యుదయ్ సుర, దీపక్ కుమార్, ఆనంద్ కంచి, నందిత్, రేవంత్, నిధీష్ కడవేర్గు, నితిన్ జాసన్ ఈ గీతాన్ని ఆలపించారు. సంగీతాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మృదురవళి దర్భ, ఆనందు మురళి రూపొందించారు. పెర్కషన్ పై చంద్రకాంత్, వయోలిన్ పై మహావాది వాసు విశ్వనాథ్, ఫ్లూట్, కీబోర్డు, ఆడియో మిక్సింగ్‌లో రాఘవ సాయి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆడియో, సౌండ్ ఇంజనీరింగ్‌ను మీడియా స్టడీస్ ప్రొఫెసర్ (ప్రాక్టీస్) ఎస్.ఆర్. సంజీవ్ కుమార్ పర్యవేక్షించగా, కృష్ణ గంగాధర్ విజువల్స్‌కు దర్శకత్వం వహించారు. వీడియో ఎడిటింగ్, ఫైనల్ మిక్స్‌ను సీతారాం నిర్వహించారు. ఈ సహకార నిర్మాణం గీతం యొక్క అంతర్విభాగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, కళ, భక్తి, సృజనాత్మకతను ఒకే వేదిక పై జరుపుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి రూపొందించిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచేసింది.

## సంగారెడ్డి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదరు ఉత్సవాలు సందడి చేస్తూ డ్యాన్స్ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రహదారిలో జరిగిన సదర్ వేడుకల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఆయన కార్యకర్తలు యువకులతో కలిసి పాటలకు నృత్యాలు చేసి ఉత్సవ పరిచారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జగ్గారెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలో మొదటిసారి కలవకుండా లో చేయడం జరిగినది కాబట్టి ఇలాంటి ఉత్సవాలు కూడా బైపాస్ రహదారిలో సంగారెడ్డి లో కూడా జరగడం మొదటిసారి కాబట్టి కొంతమందికి తెలిసి తెలవక రావలేదు కాబట్టి ఎప్పుడూ సదరు ఉత్సవాలు జరుగుతూనే ఉంటాయని ఆయన తెలపడం జరిగినది.ఇలాంటి అప్పుడు జగ్గారెడ్డి యువకులతో కలిసి పాటలకు డాన్సులు చేస్తూ ఉత్సవపరుస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చూసిన ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా :మాస్ జగ్గారెడ్డి: జగ్గారెడ్డి అంటేనే సంగారెడ్డి! సంగారెడ్డి అంటేనే జగ్గారెడ్డి: ఇలాంటి అప్పుడు జగ్గారెడ్డి లేనిది ఇవతలు కూడా ముందుకు కలవలేని పరిస్థితి ఉంది కాబట్టి అలాంటప్పుడు ఆయన సదరు ఉత్సవాల్లో పాల్గొని అందర్నీ ఆశ్చర్యపరిచి జగ్గారెడ్డి అని అనిపించుకున్నారు. సాధారణంగా ఆయన బయటికి రారు వచ్చినారంటే ఏదో ఒకటి చేసి వెళ్తారని ప్రజల నమ్మకం. సదరు ఉత్సవాలలో భాగంగా జగ్గారెడ్డి చేసిన స్టెప్పులకు అందరూ ఆశ్చర్యపోయారు. మాస్ అంటే జగ్గారెడ్డి అని అందుకే అంటారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనంత కిషన్ తో బాజీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొని స్థిరపడండి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





యువతకు ఎంపీ రఘురాం రెడ్డి పిలుపు సత్తుపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన రామసహాయం ఎమ్మెల్యే రాగమయితో కలిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత సత్తుపల్లి నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని, స్థిరపడాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలోని రాణి ఫంక్షన్ హాల్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొత్తం 66 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై.. 13,000మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా ఆ ప్రక్రియను పరిశీలించి ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. పెరుగుతున్న జనాభాతో ఉద్యోగ పోటీ విపరీతంగా పెరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. ప్రఖ్యాత ప్రైవేట్ కంపెనీల ద్వారా కూడా నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ద్వారా ఉభయ జిల్లాల్లో అర్హులందరికీ జాబ్ లు వచ్చేలా చూస్తామన్నారు. తద్వారా. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభిస్తుందని అన్నారు. జాబ్ మేళా నిర్వహించిన సింగరేణి సంస్థ, పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయిలను ఎంపీ రఘురాం రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు, జీఎం షాలేం రాజు, పీఓలు ప్రహ్లాద్, నరసింహారావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వద్దు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని , వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా పోశారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం అన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మెస్చార్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు అని అన్నారు. తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులతో నిరసనలకు దిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఎంపీ వద్దిరాజు యూసఫ్ గూడలో మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే పెద్ది, బీఆర్ఎస్ అభ్యర్థి సునీత తదితర ప్రముఖులతో కలిసి విస్తృత ప్రచారం

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధినే కనిపిస్తున్నదని తప్ప, ఇప్పుడు మాత్రం హైడ్రా బుల్డోజర్ అల్లకల్లోలం సృష్టిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసీఆర్ పెద్ద మనస్సుతో 58,59 జీవోలు తెచ్చి 50,60 గజాల ఇండ్లకు పట్టాలిచ్చి పేదల ఆత్మ స్థైర్యాన్ని, గౌరవాన్ని పెంచారని చెప్పారు.రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చి బుల్డోజర్లతో నిరుపేదల ఇండ్లను ఇష్టారీతిగా కూల్చివేస్తుండడం దుర్మార్గమన్నారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం ఉదయం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తదితర ప్రముఖులతో కలిసి యూసఫ్ గూడ బస్తీ, లక్ష్మీనర సింహ నగర్, కృష్ణానగర్ తదితర చోట్ల కాలినడకన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలునొప్పి బాధిస్తున్నప్పటికి ఎంపీ రవిచంద్ర అందరితో పాటు





గా గల్లీ గల్లీ, ఇల్లిల్లూ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు ఘన విజయం చేకూర్చేందుకు విస్తృత ప్రచారం చేశారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడు తూ, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరకపోవడం, బుల్డోజర్ విధ్వంసంతో ప్రజలు భీతిల్లిపోతున్నారని, కేసీఆర్ పాలనలో ఉన్న ప్రశాంతత ఇప్పుడు లేదన్న భావన ప్రజలలో వ్యక్తమవుతున్నదన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థికి ఘన విజయం చేకూర్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ ప్రచారంలో కార్పోరేటర్ రాజ్ కుమార్ పటేల్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్,గుండ్లపల్లి శేషగిరిరావు, కోట్ల వినోద్, పర్వతం సతీష్,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జై జై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","బీఆర్ఎస్ అభ్యర్థి సునీత కారు గుర్తుకే మన ఓటు"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# స్థానిక పోరుకు సిద్ధం జన్నారంలో బీజేపీ శంఖారావం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి పిలుపు
- 'ప్రతి కార్యకర్త అభ్యర్థిగా నిలవాలి'

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సీ జితేందర్, అక్టోబర్ 26:

జన్నారం, (మండల కేంద్రం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని జన్నారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఇటీవల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన రఘునాథ్ ఎర్రబెల్లికి మండల నాయకులు, కార్యకర్తలు పొనకల్ బస్టాండ్ నుంచి జ్యోతి గార్డెన్ వరకు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. జ్యోతి గార్డెన్‌లో జరిగిన ఈ సమావేశంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త బరిలో ఉండాలి: రఘునాథ్ ఎర్రబెల్లి సమావేశాన్ని ఉద్దేశించి రఘునాథ్ ఎర్రబెల్లి మాట్లాడుత "రాబోయే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానాన్ని బీజేపీ గెలవడం ఖాయం. ఈ మండలంలో ప్రజలంతా బీజేపీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు." స్థానిక సంస్థల ఎన్నికలు నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్, నెలాఖరుకు ఎంపీటీసీ ఎన్నికలు, ఆపై పది రోజుల వ్యవధిలో సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అభ్యర్థులు ఎవరూ వేచి చూడొద్దు: "స్థానిక సంస్థల





ఎన్నికలు గెలిస్తేనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది. అందుకే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పోటీ చేయాలి. అభ్యర్థుల కోసం సమయాన్ని వృథా చేయకుండా అందరూ బరిలో నిలవాలి" అని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 40 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తన పదవి గుర్తింపు అని పేర్కొన్నారు. తాను అమెరికాలోని మంచి జీవితాన్ని వదులుకుని మాతృభూమి సేవ కోసం వచ్చానన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాటం: రితేష్ రాథోడ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ... కుటుంబ పాలన సాగిస్తున్న ఇతర పార్టీలకు బీజేపీ ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు. "జెండా మోసిన కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది. లక్షలాది రూపాయల ఉద్యోగాన్ని వదిలేసి దేశ సేవ కోసం వచ్చిన రఘునాథ్ కృషిని కార్యకర్తలు గుర్తించాలి" అని కోరారు. ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యలు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ... రాజకీయాల్లో ఎదగడానికి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం తొలి మెట్టు అన్నారు. హైదరాబాద్–మంచిర్యాల జాతీయ రహదారి మంజూరు కోసం తాను అసెంబ్లీలో పోరాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. నవంబర్ 5లోపు నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉన్నందున, అందరూ పోటీకి సిద్ధం కావాలని కోరారు. సమావేశానంతరం, మండల అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో అన్ని మండలాల అధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లిని ఘనంగా సత్కరించారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు:

మంచిర్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు ముకేష్ గౌడ్, జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు రమేష్ గౌడ్, జగన్, దేవేందర్, రాష్ట్ర నాయకులు పవన్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు రమేష్ తదితరులు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసే లక్ష్యంగా పనిచేయాలని రఘునాథ్ ఎర్రబెల్లి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుద్ధ వందన కార్యక్రమం

వాంకిడి, అక్టోబర్ 25 (తెలంగాణ పత్రిక):–

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం రాత్రి ఉపాసక్ రమేష్ డోంగ్రే, ఉప్రే విద్యాసాగర్ ఆధ్వర్యంలో త్రిశరణ, పంచశీల వందన కార్యక్రమం నిర్వహించారు. బౌద్ధ మహాసభ మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుద్ధ విహార్‌లో ఏడాది పొడవునా ప్రతిరోజు రాత్రి 7 గంటలకు బుద్ధ వందన కార్యక్రమం జరుగుతోందని జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే





తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు శ్యాం రావు లాహుజి దుర్గే, రోషన్ ఉప్రే, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఉప్రే విశాల్ దంపతులు (యూనియన్ బ్యాంక్ మేనేజర్), విఠల్ నాగ్ సేన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. వందన అనంతరం బౌద్ధ ఉపాసకులకు ప్రసాదాన్ని ఉపాసక విశాల్ విజయ్ ఉప్రే (యూబీఐ బ్యాంక్ మేనేజర్) పంపిణీ చేశారు.

# సోదరుల నుండి రావలసిన భూమి ఇప్పించాలని వినతి

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంపెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన నడిపోల్ల సిద్ధి రాములు ఇద్దరు తమ్ముళ్ల దగ్గర కలిపి 6గుంటల భూమి రావాలని అధికారులను కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశంలో బాధితులు మొరపెట్టు కున్నారు. సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన నడిపోల్లా సిద్ధిరాములు మాట్లాడుతూ సర్వే నంబర్ 18,19 నెంబర్లో బిక్కనూరు మండల సర్వేయర్ ముందు మా అమ్మ దాకవ్వ ఇద్దరు తమ్ముళ్లు శంకర్ బాబు, సంతోష్ కుమార్ ఇద్దరు తమ్ముళ్ల దగ్గర కలిపి ఆరు గుంటల భూమి నాకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని వ్రాసుకున్న బాండ్ పేపర్ ఉందని, అయితే ఈ మధ్యకాలంలోనే మా తమ్ముడు శంకర్ బాబు మరదలు చనిపోవడం జరిగిందని,అతని కొడుకులైన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కావాలంటే మండల ఆఫీసులో సంతకం చేయడం జరిగిందని, కానీ నాకు రావలసిన నడిపి తమ్ముని కొడుకులు 3 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని ,చిన్న తమ్ముడు సంతోష్



కుమార్ కూడా 3గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని పత్రికా విలేకరుల ద్వారా బిక్కనూరు తహసిల్దార్‌కి తెలియ జేస్తున్నానని, నాకు రావలసిన ఆరు గంటల భూమి నా పేరు పైన రిజిస్ట్రేషన్ చేయించే వరకు ఎవరు కూడా ఈ భూమిని తీసుకోవద్దని తెలియజేస్తున్నాను అన్నారు. దయచేసి అధికారులు నాకు న్యాయం చేయాలని కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి నుండి MG రోడ్‌లోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ వరకు GHMC నిధులతో రూ.1.40 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఈ రోజు కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "ప్రజలు ప్రతి రోజూ అధిక రద్దీగా ప్రయాణించే ఈ ప్రధాన మార్గంలో పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తయ్యేలా చూడాలి"అని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో GHMC ఇంజనీరింగ్ AE శివ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు. తరువాత కార్పొరేటర్ శాంతినగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసులతో ముచ్చటించారు. కాలనీలో ఇబ్బంది కరంగా ఉన్న రోడ్లను త్వరలోనే ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సంగారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలి తోబాజీ అనంత కిషన్




సంగారెడ్డి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

ఆదివారం సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుపాజి అనంత కిషన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని, వారికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో కూడా రాణించవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అన్ని కులాల వారు మాకు రిజర్వేషన్లు ఇంత అంటే అంతా ,అంటే ఇంత. అనుకునే విధంగా హైకోర్టు సుప్రీంకోర్టు వరకు వెళుతున్నారు కాబట్టి అలాంటి అప్పుడు స్థానిక ఎన్నికల్లో మా యొక్క ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆధారంగా ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని తెలిపారు. రాజకీయాలు వచ్చిన వారు అందరూ పోటీ చేయవలసిన అవసరం ఉందని ఆర్యవైశ్యులకు కూడా అందరూ అందుబాటులో ఉండి రాజకీయాల్లో ఒకటిగా ఉండి స్థానిక సంస్థలలో పోటీ చేసి సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేకాటరాయుళ్లకు సమాచారం అందిస్తున్న హెూంగార్డు సస్పెండ్

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి , అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పేకాట రాయుళ్లకు పోలీసులు వస్తున్నారనే సమాచారం చేరవేస్తున్నాడనే నెపంతో హెూం గార్డ్ ను సస్పెండ్ చేస్తూ కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. పిట్లం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూం గార్డ్ కె. సాయా గౌడ్ (హెచ్ జి–732 పెట్రోల్ కార్ డ్రైవర్, ఎంప్టీ విభాగం) పేకాట ఆడే వ్యక్తులతో అనుచిత సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు బృందాలు జూద స్థావరాలపై దాడులు చేపట్టే సమయాల్లో వారి కదలికల సమాచారాన్ని ముందుగా అందజేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించేవారు క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో మెలగాలన్నారు. ఈ విలువలకు విరుద్ధంగా ప్రవర్తించేవారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా నూతన భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభం



తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి వద్ద ఏర్పాటు చేసిన నూతన భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై, వారి చేతుల మీదుగా పెట్రోల్ బంక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ , జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రి అధికారులు సేకరించిన భూమిలోనే నిర్మించాలి

**– జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన అఖిల పక్షం నాయకులు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని విశాలమైన ప్రాంతం, మండల ప్రజానీకానికి అనుకూలమైన స్థలాన్ని,అధికారులు అధికారికంగా కొత్తగూడ మండల రెవెన్యూ తహసిల్దారు, ఫారెస్ట్ ఎఫ్ ఆర్ఓలు. జాయింట్ సర్వే చేసి గుర్తించి స్వాధీనం చేసిన, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలోని 3ఎకరాల స్థలంలోనే ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కొనసాగేలా చర్యలు చేపట్టాలని, అట్టి స్థలం లోనే ఆసుపత్రి నిర్మాణం జరగాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందచేశారు. ఇట్టి విషయం పై స్పందించి, సంబంధిత ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు భూపతి తిరుపతి, యాదగిరి మురళి, హరిలాల్ నాయక్, తోటకూరి మధు, గుగులోత్ స్వామి నాయక్, మాలోత్ సంతోష్, జిమ్మిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం: తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో క్రోమ్ వెల్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వధూ వరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక



దుబ్బాక, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయిన అంబటి బాలేష్ గౌడ్ మేనకోడలు మనిదీపిక రాజు గౌడ్ల వివాహానికి ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంతో రైతన్నకు తప్పని తిప్పలు

ముధోల్,26అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రతీయేట కష్టపడి పంట పండిస్తున్న రైతులకు ఈ ఏడాది వర్షంతో తంటాలు తప్పడం లేదు.గత ఖరీఫ్ సీజన్ లో ఏకధాటిగా కురిసి పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది.పంట దిగుబడి తగ్గి నిరాశలో ఉన్న రైతుకు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం శాపమై వెంటాడుతోంది.ఖరీఫ్ లో జరిగిన నష్టం రబీ సీజన్ పంటల్లో పూడ్చి లాభంగా మార్చుకుందామనుకున్న రైతులపై వాతావరణం కన్నెర్ర చేసి కంటికి కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికే కొందరు రైతులు పంట పొలాలను దున్నుకుని విత్తనాలు విత్తడం జరిగింది. విత్తనాలు మొలకెత్తే సమయానికి ఇలాంటి వర్షం కురవడం చేదువార్తే. మొలకెత్తే విత్తనాలు వర్షపు ధాటికి మొలకెత్తకుండా మురిగిపోయి భూమిలోనే కలిసి పోవడమో నీటిలో కొట్టుకుపోవడమో జరుగుతాయి. ఇలా జరిగితే రైతుకు దెబ్బ మీద దెబ్బ కొట్టినట్లు వాతావరణం అనుకూలంగా ఉన్న సమయంలో తిరిగి భూమిని చదును చేసుకుని మరోసారి విత్తాలి.



ఒకసారి విత్తనాలు కొనడానికే అప్పులు పాలవుతున్న రైతుకు మరోసారి విత్తనం కొని విత్తాలంటే ఎన్నడు తీరని దెబ్బే.మరి కొంత మంది రైతుల విత్తనాలు విత్తకున్న భూమిని చదును చేసుకుని విత్తనాలు విత్తడానికి సిద్ధంగా ఉంచారు.ఇలా రోజు వారిగా కురుస్తున్న అకాల వర్షానికి వారు సైతం మరల భూమిని చదును చేయాల్సిందే!ఏది ఏమైనా రైతులకు వాతావరణ పరిస్థితులు శత్రువుగా వెంట పడుతు న్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో రైతు మను గడ సాధ్యమేనానని ప్రశ్న తలెత్తుతోంది.ఖరీఫ్ సీజన్లో ఆశించిన దిగుబడి లేని పంటను దళారులకు అమ్మి మోసపోయిన రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అనేలా పరిస్థితులు మారాయి. అంతే కాకుండా వరి పండించిన రైతుకు సైతం వర్షం ఎంతో ప్రభావం చూపను ందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండ నిలిచేదెవరు రైతు గోడు ను పట్టించుకునేదెవరు ఆదుకోవాల్సిన ప్రభుత్వం నష్టపోయిన రైతుల పట్ల జాలి చూపుతుందో మరి రైతే రాజు అంటూ కాలం వెల్లదిస్తుందో చూడాలి.

**ప్రభుత్వం రైతన్నకు అండగా నిలిచి ఆదుకోవాలి**

పైడిపల్లి యోగేష్ రైతు ఖరీఫ్ సీజన్లో వర్షపు ధాటికి తమ ప్రాంత అత్యధిక రైతులు నష్టపోయారు.అంతే కాకుండా ఇప్పుడు చేతికొచ్చిన వరి పంట సైతం నీటి పాలయ్యేటట్లుందని తనతో పాటు ఎంతో మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ప్రతి కూల పరిస్థితుల్లో రైతు జీవనం సాగడం కష్టమంటున్నాడు. ప్రభుత్వం రైతన్నకు పెద్దన్నాల అండగా నిలిచి నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకుని విత్తనాలు సైతం సబ్సిడీపై అందించాలని కోరారు.

# బిఆర్ఎస్ జెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ

**– ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పని చేయాలి.**
**– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మధ్యాహ్నం 11 గంటలకి బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గౌడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండా ను నరసింహ మూర్తి చేతుల మీదుగా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను రైతులను నట్టేట మోసం చేసిన పరిస్థితి తెలిసినదే రైతన్నలకు యూరియా బస్తాలు అందించలేని అసమర్ధత



ప్రభుత్వం రైతులకు 15000 రైతుబంధు ఇస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కెసిఆర్ ఇచ్చిన 10000 రూపాయలను ఇస్తున్నటువంటి పరిస్థితులు చూస్తూనే ఉన్నాం మహిళలకు నెలకి 2500 ఇస్తానని అన్నాడు అవి ఇవ్వలేదు కళ్యాణలక్ష్మి తులం బంగారం అన్నాడు బంగారం ఇవ్వలేదు మహిళలకు స్కూటీలు ఇస్తా అన్నాడు అవి ఇవ్వలేదు ఇలా చెప్పుకుంటూ పోతే ఆరు గ్యారెంటీలు అన్నాడు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఉదాహరణకి గ్రామ పంచాయతీలో సర్పంచులు లేక పాలన కుంట పడిందని వీధి లైట్లు లేవు పారిశుధ్యం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా మనం చూస్తూనే ఉన్నాం సంవత్సరాలు గడుస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు పెట్టే దమ్ము లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి ఆ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే సమయం వస్తుంది కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో బాధ్యతగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముదుంబా శ్రీనివాస్, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, యువ నాయకులు గద్దం వివేక్, మాచర్ల నాగేశ్వర రావు, బట్ట నాగేందర్, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, మాజీ వార్డు సభ్యులు కిరణ్, రాజేష్, కన్నా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని ఎలా ప్రకటిస్తారు.. పీఆర్టీయూ

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వచ్చే డిసెంబర్ నాటికి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ నూతన విద్యా విధానాన్ని ప్రకటిస్తామని చెప్పడాన్ని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఖండించారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా నూతన విద్యా విధానాన్ని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ప్రకటన చేసేముందు సంఘాలతో చర్చించాల్సిందేనని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణ శివారులోని గెలాక్సీ గార్డెన్లో ఆదివారం పీఆర్టీయూ జిల్లా కమిటీ సాధారణ సర్వసభ్య సమా వేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలల సమస్యలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూప్రైమరీ పాఠశాలలను బలోపేతం చేయకుండా ఉన్నత పాఠశాలలు బలోపేతం కావన్నారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు ఉపాధ్యాయ సంఘాలకు తెలుసని, సంఘాల నాయకులతో చర్చించకుండా నూతన విద్యా విధానంపై ప్రకటన చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. 73 ఏళ్ల చరిత్రలో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు



ఇప్పటికీ నేలపై కూర్చుని చదువుకునే పరిస్థితులు ఉన్నాయని దామోదర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సంఖ్య ఉందని అధికారులు చెబుతు న్నారని, అటువంటప్పుడు 1:20 రేషియో అమలు చేయాలని, ఉపాధ్యాయులు పని చేయడానికి సిద్ధంగా ఉన్న అన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి ఏఐటీయూసీ డిమాండ్

అక్టోబర్ 26 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాధపాలెం మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జనరల్ బాడీ సమావేశం భానోత్ మంగీలాల్ కాలిపోగు లింగయ్య అధ్యక్షతన ఈ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ సిబ్బందికి పని భారం ఎక్కువైందని గ్రామపంచాయతీలలో పంచాయతీ సిబ్బంది కొంతమంది తమ సొంత ఇబ్బందుల వల్ల మానేయడం జరిగింది కానీ అధికారులు వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోగా ఆపని కూడా మిగిలిన వారే చేయాలని లేకపోతే మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించడం జరుగుతుందని పంచాయతీలో పనిచేస్తూ చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యుల్ని ఒకరిని నియమించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవటం లేదు కావున ఇట్టి సమస్యపై పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది మరియు ప్రతి సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగానే జీతాలు ప్రతినెలా ఒకటో తారీకు చెల్లించాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తారు తెలియజేశారు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు జీతాలు వ్రాయకుండా ఇబ్బంది పెడుతున్నారని మాదృష్టం రావడం జరిగింది అట్టి వారిపై పై అధికారులకు ఫిర్యాదు చేయడం



జరుగుతుంది మీ జీతాలు సకాలంలో వచ్చే విధంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోతు రామదాసు, మండల అధ్యక్షులు బానోతు మంగీలాల్, కార్యదర్శి మేళ్లచెరువు రాజగోపాల్, మండల నాయకులు గోదాల నారాయణ, బొంత రేణుక. తోట మధు,ఎ.రాము కాలిపోగు లింగయ్య, ఉపేందర్,వీరయ్య,నెహ్రూ.సైదులు,లాలు,ధర్మేంద్ర, శ్రీను,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక మాఫియా

- 10ట్రాక్టర్లను జిల్లా టాస్క్ పోర్స్ బృందం
- బాపర్ రేంజ్ ఎఫ్ ఆర్ ఓ పుండలిక్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 26 :-

ఇచ్చోడ మండల కేంద్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక మాఫియా పేరుకే అనుమతులు తీసుకోవడం. ఒక టోకెన్ పైన పది ట్రిప్పులు కొట్టడం ఇది వీరి దందా అడిగినవారికి టోకెన్లు చూపిస్తూ ఇదే ఒకే ట్రిప్ అంటున్నారని స్థానికులు అంటున్నారు. అయితే ఇలా ఉండగా.. ఆదివారం రోజున ఇచ్చోడ మండలంలోని సిరి చల్మా లో 10



ట్రాక్టర్లను జిల్లా టాస్క్ పోర్స్ బృందం, బాపర్ రేంజ్ ఎఫ్ ఆర్ ఓ పుండలిక్ పట్టుకున్నారు. జిల్లా అటవీ శాఖ అధికారుల ఆదేశాల మేరకు.. మండలంలోని సిరిచెల్మ బాబిపేట్ బీట్ పరిధిలో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించగా విచ్చలవిడిగా



నడుస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఫారెస్ట్ ఆఫీస్ కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి, చర్యలు చేపడతామని ఎఫ్ ఆర్ ఓ విలేకరుల సమక్షంలో తెలిపారు.

## కాసిపేట క్రీడా సంబరం కెఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ బహుమతులు

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి జితేందర్, అక్టోబర్ 26:

కాసిపేట మండలం, బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలో క్రీడా స్ఫూర్తిని రగిలించిన కెఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ (మినీ సీజన్-1) ముగింపు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక యువతలో క్రీడా అభిరుచిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ టోర్నమెంట్ విజయవంతమైందని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఉజ్వల విజేతలు, భారీ నగదు బహుమతులు:**

భారీ పోటీ మధ్య విజేతగా నిలిచిన జట్టుకు ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ చేతుల మీదుగా ఒక పదిలమైన ట్రోఫీతో పాటు రూ. 40,000/- (నలభై వేల రూపాయలు) నగదు బహుమతిని అందజేశారు. ఈ బహుమతిని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, కాసిపేట అధ్యక్షుడు రత్నం ప్రదీప్ సౌజన్యంతో అందించారు.




గట్టి పోటీనిచ్చి రన్నరప్‌గా నిలిచిన జట్టుకు కూడా ట్రోఫీతో పాటు రూ.30,000/- (ముప్పై వేల రూపాయలు) నగదు పురస్కారాన్ని అప్పాల లక్ష్మి చంద్ర శేఖర్ అందించారు. ఈ బహుమతులు యువ క్రీడాకారులలో ఉత్సాహాన్ని మరింత పెంచాయి.

**యువతకు స్ఫూర్తినిచ్చిన నేతలు:**

ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "యువత కేవలం పోటీ ప్రపంచంలోనే కాకుండా, క్రీడా మైదానంలో కూడా తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, జట్టు నాయకత్వం, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి వంటి అనేక




జీవన నైపుణ్యాలను కూడా నేర్పుతాయి. సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి," అని సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, "మన ప్రాంత యువత క్రీడల పట్ల చూపిస్తున్న అంకితభావం అభినందనీయం. క్రీడలు ప్రజలను ఒకచోట చేర్చి, సామాజిక సమైక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. ఇలాంటి టోర్నమెంట్లు యువ ప్రతిభను వెలికి తీయడానికి మంచి వేదికలు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి నా వంతు కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

# 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను పెట్టుబడిదారి కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేయడం చాలా దారుణం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరంకుశ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను చేపడతాం
- జి ఎల్ బి కే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ఆదివారం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ జి ఎల్ బి కే యు(ఐ ఎఫ్ టి యు)ముఖ్యుల సమావేశం రాష్ట్ర నాయకులు ఎల్ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్(జి ఎల్ బి కే యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ పాల్గొని మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ను,నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాల వల్ల తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని సింగరేణిని పూర్తిగా హరించేందుకు కుట్రలు చేస్తుందని,సింగరేణి సర్వే చేసుకున్న గనులను కూడా ప్రారంభించకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తూ అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులు హరించకపోవడమే కాకుండా కార్మికుల



సంఖ్య కూడా రోజురోజుకు తగ్గిపోతూ 1,16,000 మంది కార్మికుల ఉన్న సంస్థలో ప్రస్తుతం 40,000 మంది కార్మికులు మాత్రమే పనిచేసే స్థాయికి దిగజార్చిందని కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ విధానాలకు ఊడిగం చేస్తున్నాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. సింగరేణిలో కార్మిక వర్గం వారి హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని ఎన్నో సంవత్సరాల నుండి సంస్థకు వేలకోట్ల లాభాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కూడా కార్మికులదే ప్రధాన భూమికని అలాంటి తరాణంలో సంస్థ ను లాభాల బాటలో నడిపించడానికి నేటికీ కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారని ఆయన కూడా పాలకులు కొంతమంది తమ తాబేదారుల కోసం ఈ సంస్థను కాలరాసే అందుకు కుట్రలు చేస్తున్నారని రోజురోజుకు సంస్థ ముంచకొస్తుందని ఈ సమస్త సొంత ఖర్చులతో సర్వే చేసుకున్న గనులను కూడా ప్రైవేటు వారికి అప్పగించేందుకు ప్రయత్నించటం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొంటూ,ఈరోజు సింగరేణి లోని కార్మికుల సమస్యలైన వాస్తవ లాభల్లో 35% వాటా ఇవ్వాలని,స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలనీ అందరిని ఆన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలని, ఇన్కమ్ టాక్స్ విషయంలో పెరక్యూస్ పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ. నూతన బొగ్గగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయ గూడెం -3,సత్తుపల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని. సింగరేణి రక్షించుకునే బాధ్యత అన్ని కార్మిక సంఘాల పై ఉందని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కూడా కార్మిక వర్గ హక్కుల కోసం సంస్థ రక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఐక్య ఉద్యమాల ద్వారా పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, గడ్డం రవి,చర్ప కృష్ణ, రాంశెట్టి లక్ష్మి,చీరాపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఆదివారం హైదరాబాద్ విద్యానగర్లోని బీసీ భవన్ లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లతో కలిసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం విద్యార్థులు చెప్పటబోయే దీక్ష పోస్టర్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో భవిష్యత్ ఉద్యమ నిర్మాణం పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీలకు అత్యంత కీలకమైన సమయం అని చాలా శక్తులు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మీరు అనునిత్యం చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు కుట్రలను చేసే



వాళ్ళ వ్యూహాలను భగ్నం చేయాలని తెలిపారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలలో బలం లేని వాళ్ళు సంఘ విచ్చేన ప్రయత్నం చేస్తున్నారు అన్ని వారి ఆటలు సాగనియాబోమని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వాటిని బలంగా తిట్టుకొడతు ఉద్యమాన్ని నిర్మాణత్వకంగా



తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడు తూ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా చాలా బలం గా ఉంది అన్ని ఏం జరిగినా ఉద్యమం ఆపమని బీసీల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు , రసూల్ , జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ప్రాణాలైనా ఇస్తాం భూములు వదలం

- జీవనం సాగిస్తున్న భూములను లాక్కొనే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలి



యాచారం అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)

తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ భూములను లాక్కొనే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం,మొండి గౌరెల్లి గ్రామ రైతులు ముక్తకంఠంతో తెగేసి చెప్పారు. మొండి గౌరెల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 19,68,127 సర్వే నెంబర్ల లో 821 ఎకరాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈనెల 23వ తేదీన ఆర్డీవో అనంతరెడ్డి రైతుల అభిప్రాయం కోసం గ్రామసభ నిర్వహించగా రైతులందరూ భూములు ఇవ్వమని చెప్పారు. ఇదే విషయమై ఆదివారం రైతులందరూ అసైన్డ పట్టా భూములపై చర్చించారు.తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమ భూములను ప్రభుత్వం పరిశ్రమల కోసం తీసుకుంటే ఎలా బ్రతకగలమని,అవసరమైతే ప్రాణాలైనా విడుస్తాం భూములు ఇచ్చే ప్రసక్తి లేదు అని రైతులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బండి మీద కృష్ణ,తాండ్ర రవీందర్,ఎట్టి లక్ష్మయ్య,సందీప్ రెడ్డి,శ్రీనివాస్,వెంకటేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల ఎలక్ట్రీషియన్ యూనియన్ ఎన్నిక



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ఎలక్ట్రిషన్ యూనియన్ మండల అధ్యక్షుడిగా కుందూరు కరుణాకర్ రెడ్డి, ఉప అధ్యక్షుడిగా గంధపురెడ్డి సుదర్శన్ రెడ్డి, కార్యదర్శిగా అబ్బోజు యాకచారి, కోశాధికారిగా బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిగా నలమాస శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులుగా గడిల యాదగిరి, దాసరి లింగమూర్తి, మేడి సమ్మయ్య, దిడ్డి అశోక్, నూనవత్ వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. గూడూరు మండలంలో ఎలక్ట్రిషన్ యూనియన్ పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, అందరికీ అన్ని విధాల ఆపదల కు నేనున్నానని హామీ ఇచ్చారు. ప్రతి ఎలక్ట్రిషన్ సభ్యునికి ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు గతంలో ఇప్పించామని, వారికి ఇన్సూరెన్స్, అదే విధంగా అన్ని విధాలుగా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## నూతన వస్త్ర,పుష్పాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..





వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని రెడ్డి రాజుల జ్యోతి- భాస్కర్ దంపతుల కుమార్తె సాత్విక,రాయిశెట్టి రాధ- శ్రీనివాస్ దంపతుల కుమార్తె అక్షయ లకు ఆదివారం నూతన వస్త్ర, పుష్పాలంకరణ కార్యక్రమం జరగగా,యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి పాల్గొని ఇరువురి అమ్మాయిలను ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి దాసారపు ప్రభాకర్, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, తాళ్ల పెల్లి కుమారస్వామి, సమిండ్ల చిట్టి, తొట్ల రాకేష్, దాసరపు చందు, అశోక్, లోకేష్, వంశీకృష్ణ, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమార్, రెడ్డి రాజుల సమ్మయ్య, రవి, కూర రాజిరెడ్డి, మర్రి కొమురయ్య కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని శ్రీ సాయి తిరుమల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చంద్రాయన్ పల్లి గ్రామానికి సంబంధించిన జమ్ముల శివశంకర్ , కలమ్మ కుమారుడు, కుమార్తెకు పుట్టు పంచ, పుట్టు చీర మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమానికి చిన్నారులు జమ్ముల మహేష్ ,మేఘన కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై వారిని ఆశీర్వదించడం జరిగింది. అలాగే చంద్రయన్ పల్లి గ్రామ ప్రజలను కలిసి గ్రామ పరిస్థితులను బీటీ రోడ్డు పనులు మొదలవగా పనులు ఎంతవరకు జరుగుతున్నాయని గ్రామస్తులు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. గ్రామ ప్రజలు సంతోషంతో ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణించడానికి ఇబ్బందిగా ఉన్న రోడ్డును రోడ్డు పనులు మొదలవడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైస్ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్,



సంజీవ్ యాదవ్,వీరయ్య గౌడ్, చిలికేశ్వర శంకర్, బాలచంద్రి, సహదేవు, శ్రీను వెంకటయ్య, బాలు , జంగయ్య, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే ప్రెసిడెంట్ నారాయణరెడ్డి కి బీటి రోడ్డు మంజూరు చేసి పనులు మొదలవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫండస్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ**

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఫండస్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజు పాఠశాల నడుపుతున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్కూల్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలో పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఫండస్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు రోజు పాఠశాలను నడుపుతున్న పరిస్థితి ఉంది, కచ్చితంగా రావాలి లేకపోతే విద్యార్థులకు ఫైన్ వేస్తామని బెదిరిస్తున్నారు. గతంలో కూడా ప్రభుత్వ సెలవులు రోజున పాఠశాల నడుపుతున్న పరిస్థితి ఫండస్







స్కూల్లో ఉంది. జిల్లాలోని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి ఉంది. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనబడుతుంది అయినా గాని ర్యాంకుల కోసం మార్కుల కోసం విద్యార్థులను ఆదివారం రోజు ప్రైవేట్ పాఠశాలలో నడుపుతున్నారు. కావున తక్షణమే ఆదివారం రోజు నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా జిల్లావ్యాప్తంగా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్,జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, నాయకులు సన్నీత్, రఘు, రాకేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పులుల లెక్కింపు కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకులకు ఆహ్వానం: శ్రీధర్ రావు జిల్లా అటవీ శాఖాధికారి

సంగారెడ్డి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా నవంబర్ 20 నుండి 26 వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ కార్యక్రమం విజయవంతంగా జరగేందుకు స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం దేశంలోని అన్ని అటవీ బీట్‌లలో ఒకేసారి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి బీట్ కు ముగ్గురు సభ్యులతో కూడిన బృందం అవసరమని, అటవీ సిబ్బంది పరిమితంగా ఉండటంతో, స్థానిక పట్టభద్రులు, డిగ్రీ / పీజీ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛంద సేవకులు ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని, సంబంధిత ప్రాంతానికి చెందిన స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 27న సంగారెడ్డిలో ఫీల్డ్‌స్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు తమ వివరాల ను జిల్లా అటవీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి లో (మల్కాపూర్ క్రాస్ రోడ్ సమీపంలో) వ్యక్తిగతంగా హాజరై నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇలా నమోదు చేసుకున్నవారిలో ఎంపిక చేసిన వారికి త్వరలో ఒక శిక్షణ తరగతి నిర్వహిస్తామని తెలిపారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పానెల్‌ను ప్రకటించలేదు

**- తమకే మంత్రుల అండదండ ఉందంటూ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దు**

**- అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం.. బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన సహకరిస్తాం**

**- డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మానకొండూరు ఎమ్మెల్యే,**

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నంప్రభాకర్ ఇన్చార్జి మంత్రి వర్యులుగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఉండగా, జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం గారితో పాటు ఇతర ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయం మేరకు కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎలాంటి ప్యానల్ ను ప్రకటించలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాం. ఇటీవల కొన్ని దినపత్రికల్లో ఆ ప్యానల్ సభ్యులకే మంత్రుల అండ, దండ ఉందని అర్బన్ బ్యాంకులో చైర్మన్ సీటును కైవసం చేసుకోబోయేది వారే అని వస్తున్న ప్రకటనలను జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు, అర్బన్ బ్యాంకు ఓటర్లు నమ్మవద్దని ఇది పూర్తిగా అసత్య ప్రచారమని జిల్లా కాంగ్రెస్ పక్షాన పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం. అర్బన్ బ్యాంకు ఎన్నికల బరిలో నిలిచిన వారిలో ఎక్కువమంది కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నందున కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు మాత్రమే పాలకవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నాం. అర్బన్ బ్యాంకు చరిత్రలో ఎక్కువ కాలం పాలకవర్గాన్ని నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, ఈసారి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో విజయం సాధించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, అర్బన్ బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారుల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు త్వరలో కొలువు దీరనున్న నూతన అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి, బ్యాంకు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని, కార్పోరేట్ స్థాయిలో బ్యాంకును ఆధునీకరించడం,సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నమని మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, తెలిపారు.

# తిరుమలాయపాలెంలో ఒక్కటైన రెండు ప్రెస్ క్లబ్‌లు

**- సమిష్టిగా ముందుకు వెళ్తాం ప్రెస్ క్లబ్ చైర్మన్ పసలాది సత్యనారాయణ వెల్లడి**

**- విలేకరులకు ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని రెండు ప్రెస్ క్లబ్‌లు ఒకటయ్యాయి. పత్రిక విలేకరుల మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా సమిష్టిగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా 137-2025 ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ వెల్లడించారు ఆదివారం తిరుమలాయ పాలెం మండల కేంద్రంలోని, ప్రధానకార్యదర్శి పప్పుల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో



రెండు ప్రెస్ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నవిల బాబు, బోడపట్ల సతీశ్, పోలేపొంగు వెంకన్న కమిటి సభ్యుల ప్రెస్ క్లబ్ ను, పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీనివాస రావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్‌లో విలీనం చేశారు. వారికి శాలువతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు అందించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు-ప్రభుత్వాలకు విలేకరులు వారధిగా పనిచేసూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి విలేకరులకు సంక్షేమ పథకాలతో పాటు, ఇందిరమ్మ ఇల్లులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు పోలెపొంగు నాగరాజు,గోవింద సురేష్, సహాయ కార్యదర్శి గాదరి బాబు,యడవల్లి నాగరాజు, సభ్యులు లంజపల్లి ప్రవీణ్ కుమార్,కామల్ల వీరయ్య గొర్రెపాటి శ్రీశైలం, ఎలిమల్ల శ్రీనివాసరావు, బి.రాజేశ్, కొండ ఉపేందర్, గాదరి వెంకన్న, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి,ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం నిత్య అన్నదానంలో 102 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# శ్రీ సాయి భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో గ్యాస్ వాడకం పై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 26

మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో శ్రీ సాయి భారత్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో గ్యాస్ వాడకం పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిపిసిఎల్ వారు చూచించిన ఐఎస్ఐ సురక్ష పైపులను వాడాలని సూచించారు. గ్యాస్ లీక్ అవుతున్న సమయంలో ఎటువంటి సొంత ప్రయోగాలు చేయకు రాదని, వెంటనే సంబంధిత డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి సమాచారం అందించాలని, లేనిపక్షంలో 1906 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్యాస్ ఇంధనం ఏ విధంగా పొదుపుగా వాడాలో పలు సూచనలు చేశారు. అదేవిదంగా ఇప్పటివరకు ఈకేవైసీ చేయించుకొని వారు గ్యాస్ ఆఫీస్ వద్దకు కాని లేదా గ్యాస్ వ్యాన్ వద్ద తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని లేనియెడల బీపీసీఎల్ వారి ఆదేశాల మేరకు గ్యాస్ కనెక్షన్ నిలిపివేయటబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ యాజమాన్యం మరియు సిబ్బంది మేకల ఉపేంద్ర, చాంద్ పాషా, వాసుబోయిన నాగేశ్వరరావు, ఇలసారపు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్ కబడ్డీకి విశేష స్పందన

**- ఎర్రబెల్లి సంపత్ రావు మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడు**




హుజురాబాద్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి సమావేశం జగిత్యాల పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షుడు (ఫౌండర్) డా,,కుంభం రాంరెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ పురాతన కాలం నాటి నుండి కబడ్డీ ఆట గ్రామీణ ప్రాంతాలల్లో ఎంతో ప్రముకంగా వుండేదని అన్నారు. ప్రాశ్చత్య సంస్కృతిలో పడి మన సంస్కృతి, సాంప్రదయ ఆటలను మర్చిపోతున్న తరుణంలో మోడ్రన్ కబడ్డీ లాంటి ఆటల ద్వారా మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తరానికి అనుకూలమైన విధంగా మోడ్రన్ కబడ్డీని రూపొందించారని కితాబిచ్చారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేకమంది క్రీడాకారులను తయారు చేయడం కోసం ప్రయత్నిస్తామని సంపత్ రావు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కుంభం రామ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు మరియు ప్రధాన కార్యదర్శి మాఉనూరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి గారు

**- ఆత్మకూరులో కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాల్లో ఘనంగా నిర్వహించారు**



**వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక అక్టోబర్ 26**

అమరచింత మండల కేంద్రం నుండి మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి లాంచనంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ కి అప్పగించారు. ఆత్మకూరు మండలం లోని ఎస్బిఐ బ్యాంకు లో స్వామి వారి ఆభరణాలను తీసుకొని ఆత్మకూరు పట్టణం నుండి ఊరేగింపుగా తీసుకొని వెళ్లి అమ్మాపూర్ గ్రామం లో దొర కు అందజేశారు. ఈ సాయంత్రం వస్త్రాలను, ఆభరణాలను స్వామి వారికి అలంకరిస్తారు. ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, నాగరాజు గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక**

ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీని కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఉప్పల్లో ఎక్కడా లేని అతిపెద్ద ఏజెన్సీని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అలాగే కస్టమర్లకు నాణ్యత అతి తక్కువ ధరలకు అందించాలని యాజమాన్యానికి సూచించారు ఈ కార్యక్రమంలో బిక్కుమల అశోక్ గుప్తా వేణుగోపాల్ శర్మ, బిక్కుమాల రవి గుప్తా రాజేందర్ గుప్తా మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి బికుమాల అంజయ్య శ్రీనివాస్ శర్మ బికుమాల రమేష్ మా శెట్టి రాఘవేంద్ర పాలడుగు సంపత్ బూత్కూర్ రాజు బిక్కుమాల సంతోష్ బచ రాము తీగ గిరిధర్ రంగుల శేఖర్ ఇతర మెడికల్ షాప్ ఓనర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సురేఖ



**హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక:**

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ పాల్గొన్నారు. హనుమకొండలోని ఎస్వి కన్వెన్షన్ హాల్, కరీంబాద్ పోర్టు వరంగల్లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్, ములుగు రోడ్ లోని వజ్రా గార్డెన్ లలో జరిగిన వివాహ వేడుకలలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఆహ్వానితులతో సరదాగా గడిపారు. నూతన దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి నిండు మనసుతో ఆశీర్వదించారు. మంత్రి కొండా సురేఖకు ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖమ్మ సదా తమ గుండెల్లో వుంటుందని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తనపై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

# ఖమ్మం 1వ పట్టణం 39వ డివిజన్ లో పర్యటించిన బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం పర్యటనలో భాగంగా ఆదివారం స్థానిక 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన బీజేపీ తెలంగాణా రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అతిధులుగా 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పాలేపు రాము ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశి జాగరణ లో భాగంగా చేతి వృత్తి నిపుణులను కలవటం జరిగింది . దేశ ప్రజలందరూ కేవలం స్వదేశీ వస్తువులనే వాడాలి దేశ ఆర్థికవ్యవస్థను రాబోవు రోజుల్లో అగ్రగామిగా ఉండాలని పెద్దలు వ్యాఖ్యనించటం జరిగింది. అలాగే స్థానికంగా ఉన్న మేధర కాలనీ నందు చేతివృత్తుల వారిని కలిసి వారు తయారు చేసిన వస్తువులను



కొనుగోలు చేసి వారిని సత్కరించుకోవటం జరిగింది. రాబోవు రోజుల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచన శక్తి ఉందని దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ వైపే చూస్తున్నారని తెలంగాణా వ్యాప్తంగా బీజేపీ ని అందరిస్తున్నారని పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు . ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ ఈసారి ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది . జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడు తూ ఖమ్మం జిల్లా నందు జరుగబోవు ప్రతీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎలక్షన్ నందు ప్రతీ చోట బీజేపీ తరపున పోటీ చేస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమం జిల్లా నాయకులు నున్న రవి కుమార్, నల్లగట్టు ప్రవీణ్ , తుమ్మ శివ, జ్వాలా గౌడ్, రంగా కిరణ్ , రవి రాథోడ్ , రామిశెట్టి నాగేశ్వరావు, ఏలూరి నాగేశ్వరావు, భూక్యా నాగేశ్వర్రావు , ఆర్ వి ఎస్ యాదవ్ , కుమిలి శ్రీనివాస్, రుద్ర ప్రదీప్, మండల నాయకులు ఊరుకొండ ఖాదర్ , కడదుల ప్రభాకర్ , బొడ్ల శ్రీను , బాలి బిందు, మేడ సంపత్, మరిమెల్ల రామకృష్ణ , సుర్య ప్రకాష్ మరియు స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు .

# గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే: కేంద్ర మంత్రి బండి సంజయ్

**-మొదటి పేజీ తరువాయి:** 'గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం'పై రాష్ట్రస్థాయి పరీక్షా పోటీలు నిర్వహించారు. విజేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'నగరాలు, పట్టణాల్లోకే కాదు.. గ్రామాల్లోకి కూడా పాల ప్యాకెట్లు, పాల పౌడర్ డబ్బాలు, ప్యాకేజ్ మిల్క్ ప్రొడక్ట్స్ (పాల ఉత్పత్తులు) వచ్చేసినయ్. నూటికి 90 శాతం మంది వాటిపైనే ఆధారపడి జీవించే పరిస్థితిలోకి వచ్చేసినం. లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు తినే తిండి, తాగే నీళ్ల వరకు అన్నీ కలుషితం అయిపోయినయ్. కడుపులో పిండాన్ని కూడా మనం తినే తిండితో కలుషితం(Scientific Importance Of Cow) చేస్తున్నం. బయట ప్రపంచంలోకి అడుగు పెట్టింది మొదలు జీవితాంతం రకరకాల టీకాలు, ఇంజక్షన్లు, మందులు, టెస్ట్‌లతోనే గడిపే పరిస్థితి వచ్చింది. దీనికి కారణం మన భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే ప్రధాన కారణం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశముంది. ఈ పద్దతి మారాలంటే భారతీయ మూలాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం పాటుపడుతున్న గోసేవా విభాగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నా. ఇక్కడికి విచ్చేసిన విద్యార్థులందరినీ అభినందిస్తున్నా. తల్లి తరువాత అంతటి గొప్ప స్థానం ఆవుకు ఇస్తాం. అందుకే గోమాత అని పిలుచుకుంటాం. మన పండించే పంటలకు, తిండికి, శక్తికి గోమాత ప్రధాన కేంద్ర బిందువు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడే జీవి ఏదైనా ఉందంటే అది గోమాత మాత్రమే. ఎందుకంటే గోమయం, గోమూత్రం, పాలు, పెరుగు, నెయ్యి సహా గోవు నుంచి వచ్చే ప్రతీ ఉత్పత్తి పర్యావరణానికి అత్యంత అనుకూలమైనదే. మనం, మన పిల్లలు బాగుండాలంటే గోవులను కాపాడుకోవాలి. మన రాష్ట్రంలో 4 కోట్ల మంది జనాభా ఉంటే రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 42 లక్షల పశు సంపద మాత్రమే ఉంది. అందులో సగం పాలు ఇవ్వనివే ఉన్నాయి' అని అన్నారు.

# హుజూర్ నగర్ ప్రజలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**మఠంపల్లి, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి భూ పరిరక్షణసమితి అధ్యక్షుడు, సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవట్ సుమన్ నాయక్ హుజూర్ నగర్ ప్రాంతంలో సుమారు 16 సిమెంట్ పరిశ్రమలు కలిగి ఉండి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా ఈ ప్రాంతం యొక్క లక్షల కోట్ల విలువైన నిధులను దోచుకుంటున్నాయని, హుజూర్ నగర్ ప్రాంతంలోని నిరుద్యోగులు స్థానిక ఫ్యాక్టరీలలో అవకాశాలు లేక గుంటూరు,విజయవాడ హైదరాబాద్, ముంబై ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా బతుకుతున్నారని ఈ ప్రాంతం యొక్క ఓట్లతో అధికారంలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో స్థానికులకు ఎందుకు అవకాశం కల్పించడం లేదని దీనికి సమాధానం చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు. సుమారు 250 పైచిలుకు వివిధ కంపెనీలతో మాట్లాడి జాబ్ మేళ నిర్వహించిన ఉత్తమ్ స్థానిక సిమెంట్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాల గురించి ఆలోచించకపోవడం దారుణం అన్నారు. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలను



కేవలం ఎలక్షన్ ఫండ్ కోసమే తప్ప స్థానిక ప్రజలకు ఏనాడు ఉపయోగపడలేదని దుయ్యబట్టారు. వేల కోట్లు దోసుకుంటున్న స్థానిక కంపెనీలు అనేక రకాల వ్యాధులు, క్యాన్సర్లకు కారకమై ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తుంటే కనీసం ఒక కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని కూడా నిర్మించలేకపోవటం దీనిపై ఉత్తమ్ స్పందించకపోవడం చాలా దారుణం అన్నారు. సీఎం తర్వాత సీఎం అని చెప్పుకుంటున్న ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్ నగర్ స్థానిక పరిశ్రమల లో స్థానికుల వాటా చెప్పకుండా హుజూర్ నగర్ లో జిల్లా వ్యాప్తంగా జాబ్ మేళా రెండు రోజులని ప్రకటించి వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుద్యోగులు హుజూర్‌నగర్ చేరుకునే సమయానికి ఒక్క రోజుల్లోనే తట్టా బుట్ట సర్దేయడంతో నిరుద్యోగులు అయోమయానికి గురయ్యారని, వేల రూపాయలు వాళ్ళ చార్జీలకు ఖర్చయ్యాయని, వాళ్ల ప్రయాణం ఖర్చులు ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే చెల్లించాలని సుమన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక్కరోజు జాబ్ మేళాన్ని హడావిడి చేసిన ఉత్తమ్ హుజూర్ నగర్ ప్రాంతం తో పాటు జిల్లాలోని ఎవరెవరికి ఏ కంపెనీలలో ఎటువంటి ఉద్యోగాలు ఇచ్చారో పూర్తి డాటాతో వాళ్ళ అడ్రస్, కాంటాక్ట్ నెంబర్స్‌తో సహా ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ ప్రజల ఓట్లతో దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ఉత్తం ఇకనైనా స్థానిక పరిశ్రమల లో స్థానికులకు ఉద్యోగాలు, సి ఎస్ ఆర్ ఫండ్ ఎక్కడెక్కడ కేటాయించారో ప్రజల ముందు పెట్టి తన చిత్తశుద్ధిని ఈ ప్రాంత ప్రజల యొక్క రుణాన్ని తీర్చుకోవాల్సిందిగా సుమన్ డిమాండ్ చేశారు.

# శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవం

**-ఏక తాటి పైకి 3000 మంది శ్రీనివాసులు**

**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక**

కరీంనగర్ వేదికగా పీవీ ఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస్ పేరు గల వారంతా శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవానికి హాజరయ్యారు .మొదటి వార్షికోత్సవ కార్యక్రమం జగిత్యాల జిల్లా లో జరగగా, రెండవ వార్షికోత్సవ కార్యక్రమం కరీంనగర్ లో అట్టహాసంగా ఆదివారం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వుట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస్ ల ఆత్మీయ కలయిక అపూర్వ సమ్మేళనం గా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వుట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం శ్రీనివాస్ పేరుతో 20 మందితో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఆ పేరు గల వారిని అందులో చేర్చానని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 5000 మంది శ్రీనివాసులు ఆ గ్రూపుల్లో జాయిన్ అయ్యారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి, ఆర్థికంగా చితికిపోతున్న వారికి





వెన్నుదన్నుగా నిలిచేలా కార్యాచరణ రూపొందించమన్నారు. ఈ కార్యక్రమం లో దాదాపు 1800 మందికి పైగా తలసేమియా బాధితల కోసం రక్తదానం చేశారు. రక్త ధానమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలుపుతూ,కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి శ్రీనివాస్ కి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తు చేయండి

- ప్రతిభ గల పిల్లలకు గుర్తింపు
- 33 కేటగిరిల్లో ప్రతిభకు అవార్డుల ప్రదానం
- వచ్చే నెల 5 తేదీలోగా దరఖాస్తు చేయాలి
- బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్

నంగునూరు, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి "బాలమిత్ర అవార్డులు" ఇవ్వనున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీన జరిగే బాలల దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు రాష్ట్ర స్థాయిలో 14 సంవత్సరాల వయసు కల్గి వివిధ అంశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రదానం చేయనున్నట్టు చెప్పారు. దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డ్ ప్లే, ఫ్లూట్, పర్వతారోహణ, యోగా, చిత్ర లేఖనం, కార్టూన్లు, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, ధ్వన్యనుకరణ (మిమిక్రీ), ఇంద్రజాలం (మేజిక్), సైక్లింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్ బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యతా శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, స్కేటింగ్, టెన్నిస్, అర్చరీ వంటి 33 రంగాలలో ప్రతిభ కనబరిచే బాలలకు ఈ అవార్డులను అందిస్తామని తెలిపారు. ఆయా రంగా ల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు తమ మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా, ఫోటోలతో పాటు దరఖాస్తు పంపాలని సూచించారు. దరఖాస్తులు 2025 నవంబర్ 5 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తులు పోస్టు ద్వారా వలస సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర అధ్యక్షులు, బాలల హక్కుల ప్రజా వేదిక, ఇంటి నం. 2-92, గ్రామం కూరెళ్ళ, మండలం కోహెడ, జిల్లా సిద్దిపేట, 505473 అనే చిరునామాకు పంపించాలని సూచించారు. ప్రతిభగల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## బీసీ జనాభాకు న్యాయం చేయండి: మంత్రివర్గం, నామినేటెడ్ పదవుల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలి

- కోర్టు, కేంద్రం అడ్డు లేనిచోట బీసీలకు 42% వాటా ఇవ్వండి: పొలాస నరేందర్ డిమాండ్
- మంత్రి పదవులు, నామినేషన్లలో బీసీలకు 42% కోటా: రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన పొలాస నరేందర్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్రంలో 57.36 శాతం ఉన్న బీసీ జనాభాకు న్యాయం చేసే దిశగా, ప్రభుత్వ మంత్రి వర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో, మరియు వివిధ రాజకీయ పార్టీల పదవుల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అఖిలపక్ష నాయకులను కోరారు.కోర్టులు, కేంద్రం అడ్డు లేని చోట న్యాయం చేయాలి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉభయ సభల్లో ఏకగ్రీవం గా తీర్మానం చేసినప్పటికీ, స్థానిక ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు మించవద్దని 2011లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అడ్డంకిగా మారిన విషయం విధితమే. సుప్రీం తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 జారీ చేసినా, రాజ్యాంగ విరుద్ధమని కోర్టులు ఆమోదించకపోవడం, కేంద్రం షెడ్యూల్ 9 లో చేర్చకపోవడంతో రిజర్వేషన్లు అమలు కాలేదు. ఈ నేపథ్యంలో, పొలాస నరేందర్ మాట్లాడుతూ, "స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు కోర్టులు, కేంద్రం అడ్డు చెబుతున్నందున అమలు జరగడం లేదు. అయితే, మంత్రివర్గం ఏర్పాటు, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల నియామకం, పార్టీ పదవుల కేటాయింపు వంటి అంశాలు రాష్ట్ర ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీల పరిధిలోనివి. ఈ పదవుల్లో జనాభా దామాషా ప్రకారం 57.36 శాతం, లేదా కనీసం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఏ కోర్టు, ఏ కేంద్ర ప్రభుత్వం అడ్డుపడదు, అడ్డుపడే అధికారం లేదు," అని స్పష్టం చేశారు.ప్రభుత్వానికి, పార్టీలకు పూర్తి స్వేచ్ఛ ఉంది.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల నియామకం పై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం, స్వేచ్ఛ ఉంది. అదేవిధంగా, వివిధ రాజకీయ పార్టీల అధినేతలకు తమ పార్టీ పదవులను నియమించే అధికారం ఉంది. కాబట్టి, బీసీల జనాభా దామాషా ప్రకారం 42 శాతం వాటాను, కోటాను కేటాయిస్తే, అది కోర్టుల జోక్యం పరిధిలోకి రాదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో నియమించే ప్రభుత్వ మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వాటాను, కోటాను కల్పించి బీసీ సాధికారతకు అండగా నిలవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, అఖిలపక్ష నేతలను, వివిధ రాజకీయ పార్టీల అధినేతలను విజ్ఞప్తి చేశారు.

## పాతర్లపాడు వద్ద నూతన వజ్ర మహాలక్ష్మి ఫిల్లింగ్ స్టేషను ప్రారంభించిన

-తంబూరి దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి వద్ద నూతన వజ్ర మహాలక్ష్మి బిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్‌ను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో వసతులు, ఇంధన సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని, కొత్త పెట్రోల్ బంక్ ప్రారంభం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాజీ కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ ఓర వెంకటేశ్వర్లు జడల రమేష్ గుగ్గిళ్ళ అంబేద్కర్ సిరి గద్దె ఉపేందర్ బానోత్ అనిల్ స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు కంకట వజ్రం .... సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.

# స్నేహితుల ఔదార్యం వైద్యానికి ఆర్థిక సాయం

పెబ్బేరు అక్టోబర్26 (తెలంగాణ పత్రిక)



తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. నరాలకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్న ఒకప్పటి తమ తోటి విద్యార్థిని కోసం పూర్వ విద్యార్థులు సంఘటితమై ఆర్థిక సాయం అందించారు.తమ చిన్ననాటి సహ విద్యార్థిని తిరిగి సంపూర్ణ ఆరోగ్య వంతురాలుగా కావాలని ఆకాంక్షించారు. పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా కలిసి వారి తోటి విద్యార్థిని పెబ్బేరు పట్టణానికి చెందిన బి.సుమలత వైద్య ఖర్చుల నిమిత్తం విద్యార్థుల బృందం పెద్ద మనసుతో సుమలతకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. తలా కొంత మొత్తం పోగు చేశారు.రూ. 56వేల100 ఆర్థిక సాయం అందించారు. నాతో చదువుకున్న తన సహ విద్యార్థులు తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చినందుకు సుమలత కృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్య పరిస్థితిని తలచుకుంటూ మానసికంగా కుంగిపోతున్న తనకు,తన కుటుంబానికి ఊరట కలిగిందని సుమలత అన్నారు. ఒకప్పటి తన తోటి విద్యార్థుల సహకారం కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని కన్నీళ్లతో స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివకుమార్,గుడిసె రమేష్, శేఖర్, మల్లికార్జున్, ఎల్లయ్య, శివప్రసాద్, శ్రీలత, యశోద, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర,పుష్పాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ మున్నూరు కాపు యువజన సభ్యులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో అక్క పెల్లి లావణ్య- నాగరాజు దంపతుల కుమార్తె ఆరాధ్యకు ఆదివారం నూతన వస్త్ర, పుష్పాలంకరణ కార్యక్రమం జరగగా ఆదర్శ మున్నూరు కాపు యువజన సభ్యులు పాల్గొని నూతన వస్త్ర పుష్పాలంకరణ జరుపుకుంటున్న అమ్మాయినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు అక్కపెల్లి బాలయ్య సభ్యులు ఎర్ర శ్రీనివాస్ చిట్టంపల్లి రాజు జిల్లెల్ల మహేందర్ సిరిపురం అంజయ్య పల్లె శ్రీనివాస్ చిట్టంపల్లి బిక్షపతి దేశెట్టి రాజశేఖర్ సిరిపురం రాజు పల్లె రాజు మెల్ల శ్రావణ్ కుమార్ గంధ్యడపు రాజు తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ



నంగునూరు, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

బాలవికా సంస్థ అనుబంధమైన జాన వికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిద్ధిపేట పట్టణంలోని బాలవికాస్ ఆఫీసులో దాతలు సహకారంతో 30 మంది బిడ్డలు, కొడుకులు లేని అనాధ వృద్ధులకు, వికలాంగుల పిల్లలకు 25 కేజీల బియ్యం, బట్టలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు, వికలాంగుల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ అందించారు. ఈ సందర్భంగా బాల వికాస మహిళ కోఆర్డినేటర్ అన్న మేరీ, సుజాత మాట్లాడుతూ బాలవికాస్ సంస్థ వాటర్ ప్లాంట్స్ , సేంద్రియ వ్యవసాయం, వాటర్ షెడ్, మహిళాభివృద్ధి పథకం, హ్యాండ్ బోర్లు వేయడం, చెరువుల పూడికలు తీయించే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. దాతల సహకారంతో బాలవికాసంస్థ ఆధ్వర్యంలో 1200మంది అనాధ వృద్ధులకు తెలంగాణ వ్యాప్తంగా నిత్యవసర సరుకులు అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు చల్లారం సుధాకర్ రెడ్డి, చల్లారం రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ బాలవికా సంస్థ చేసే కార్యక్రమాల్లో ప్రతి కార్యక్రమానికి సహకారం అందిస్తామన్నారు. అనాధ వృద్ధులకు, పిల్లలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు మోత్కు కరుణాకర్, కోటి, విష్ణు, రాజు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపక భర్తీకి( పీజీటీ ఎకనామిక్స్ ) దరఖాస్తులకు ఆహ్వానం...

-ఘన్ముక్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్ యందు పిజిటి ఎకనామిక్స్ అతిధి అధ్యాపక ఉద్యోగానికి , ఆసక్తిగల నిరుద్యోగులు అక్టోబర్ 29లోగా మోడల్ స్కూల్ నందు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు ఎకనామిక్స్ సంబంధించినటువంటి సబ్జెక్టు లో పీజీ, బి.ఎడ్ తప్పనిసరిగా ఉండాలని,డెమో క్లాస్ పరిశీలన ద్వార ఎంపిక ఉంటుంధని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్ ప్రకటన లో తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన జెన్నారెడ్డి వివేక్ రెడ్డి



నూతనకల్, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)

పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తన్నీరు రామాతర ప్రమాదవశత్తు బైక్ పై నుండి క్రింద పడి కాలు విరగడం జరిగింది. విషయం తెల్సుకున్న పెదనెమిల గ్రామ అభివృద్ధి ప్రధాత,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మన గ్రామ ముద్దుబిడ్డ,అపద్భాంధవుడు,నిత్యం కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే యంగ్ అండ్ డైనమిక్ లీడర్ టైగర్ జన్నారెడ్డి వివేక్ రెడ్డి తన్నీరు రామాతర ఇంటికి వెళ్లి ఆమె యోగాక్షేమాలు తెలుసుకొని కొంత ఆర్థిక సహాయం చేసి మైరుగైన వైద్యం చేయించుకోమని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మస్కాపురం వెంకన్న, యాదగిరి, చంద్రయ్య, మధు, రాంబాబు, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి వేడుకలు నిర్వహించగా, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా పాల్గొని శ్రీ ధన్వంతరి ఫోటోకు పూలమాల వేసి దీపం ధూపం నైవేద్యాలతో ధన్వంతరి వేడుకలు సంఘ సభ్యుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము కోశాధికారి తంగళ్ళపల్లి జ్ఞానేంధర్ స్పోక్ పర్సన్ మురహరి సదానందం ఉపాధ్యక్షులు చెన్న సంపత్ విజయ గిరి నరేష్ గౌరవ సలహాదారులు జంపాల తిరుపతి చిట్యాల టౌన్ మండల నాయకులు తూముల సంజీవ్ తూముల రాజు సూత్రపు భాస్కర్ తూముల నరసింహారావు మేడిపల్లి రమేష్,మాదాసు నాగరాజు, తూముల కుమార్ స్వామి,దేవేందర్,మేడిపల్లి కనకయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలి



అడవిదేవులపల్లి/ అక్టోబర్ 26/ తెలంగాణ పత్రిక:

అడవిదేవులపల్లి మండల రెవిన్యూ కార్యాలయానికి ఆదివారం నాడు విచ్చేసిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాటిల్ కు జిలకరకుంటతండా,హాముతండకు చెందిన రైతులు ఏళ్లుగా తాతల కాలం నాటి నుంచి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్న సర్వే నెంబర్. 708,685గల భూములకు పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి త్వరలో మండలంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాగ్య నాయక్, కొర్ర అశోక్ , హుస్సేన్, దమ్ము, లచ్చు, బిక్కు, నాగ, రంగా, రమేష్, మధు, వేణు, మంగ్య, బిక్కు, పాండు, శివుడు, గూగులోతు స్వామి, చిన్న తదితరులు ఉన్నారు.

## బస్సు టైరు కిందపడిన మహిళకు తీవ్ర గాయాలు

పెబ్బేరు అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)





వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ ప్రయాణ ప్రాంగణంలో ఓ మహిళ బస్సు టైర్ కిందపడి తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నారాయణపేటకు చెందిన కోటకొండ అంజమ్మ గద్వాల నుంచి హైదరాబాద్ కు వెళ్లే బస్సులో పెబ్బేరుకు చేరుకుంది. అక్కడ దిగి బస్సు వెనుక వైపు నుంచి నడిచి వెళ్తుండగా డ్రైవర్ అప్పుడే బస్సును స్టార్ట్ చేశాడు. దీంతో ఆమె ఒక్కసారిగా బస్సు వెనుక టైర్ కింద పడింది. ఈ ఘటనలో ఆమె రెండు కాళు నుజ్జునుజ్జు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను 108 అంబులెన్స్ లో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు పంపిణీ



ఇల్లంతకుంట, అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక :

రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన పాడి రైతు తడిచిన చంద్రయ్య లత కుమార్తె అర్చిత వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని, వాటిలో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డల పెళ్లికి పుస్తెమట్టెలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటరాంరెడ్డి, బాలయ్య, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు పయ్యావుల ఎల్లం, సెక్రటరీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ధాన్యం దళారులపాలవుతోంది

-మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట, అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో రైతులు క్వింటాల్‌ను 1800 రూపాయలకే దళారులకు అమ్ముకుంటున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు. ఇల్లంతకుంట మండలం ముస్కాన్‌పేట గ్రామంలోని రైతులను కలిసిన ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ మద్దతు ధర 2389 అయినా రైతులు ఐదారువందల నష్టపోతున్నారు. మిల్లులకు వెంటనే అలాట్మెంట్లు చేసి కొనుగోలు వేగవంతం చేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ను తీర్చిదిద్దుతాం

-అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల నమ్మకాన్ని వమ్ము చేయబోము
-ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి.. మేమెంటో చూపిస్తాం..
-జగిత్యాల ఓటర్ల బలంతో మా ప్యానల్ గెలుపు ఖాయం
-మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు అందించారు..
-జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
-అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రెస్ మీట్

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:



ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే ఇతర బ్యాంకుల కంటే మరింత మెరుగ్గా అత్యుత్తమ బ్యాంకుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తమ ప్యానెల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని ఏలాంటి మచ్చలేని వారు తమ ప్యానల్ లో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల ఓటర్ల అదనపు బలంతో తమ ప్యానెల్ కచ్చితంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెరికల్ లాంటి ఇద్దరు యువకులు గాదె కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడంతో పాటు మంచి వ్యక్తులను ప్రతిపాదించడం 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చిందని రాజేందర్రావు సంతోషం వ్యక్తం చేశారు. గాదే కార్తీక్ తండ్రి గాలి వేణుగోపాల్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా పని చేశారని తెలిపారు. అనిల్ కుమార్ కౌన్సిలర్ గా పని చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతోపాటు వీరిద్దరి కృషి వల్ల జగిత్యాల నియోజకవర్గం నుంచి 80% ఓట్లు తమ ప్యానెల్ సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులకు ఆశీస్సులు అందజేశారని తెలిపారు. మంత్రులు విప్ ప్యానల్ గెలిచి రావాలని ఆశీర్వాదం అందించడం తమకు ఎంతో రెట్టింపు ఉత్సాహాన్ని బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు చెప్పారు. తమ ప్యానెల్ లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వారు ఉన్నారని అదేవిధంగా గతంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉన్నవారు ఉన్నారని దీనికి తోడు కాంగ్రెస్ బావాజాలం.. కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్నవారు ఉండడం తమకు ఎంతో కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన వారి పనితీరు తమ ప్యానెల్ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆలోచన తీరు పనిచేసే విధానము నిజాయితీ ని చూసి అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆశీర్వదించి పట్టంకట్టాలని వెలిచాల రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు. తమ ప్యానల్ అభ్యర్థులతో అర్బన్ బ్యాంకు దశ దిశను మార్చి వేస్తామని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటలైజేషన్ సిస్టం ప్రవేశపెడతామని రాజేందర్రావు ప్రకటించారు. ఒకటి రెండు రోజుల్లో తమ మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. గతంలో కొందరి ప్రమేయం వల్ల అవినీతి ఆరోపణలు అనేకం వచ్చాయన్నారు. అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల లో అభద్రత భావాన్ని పెంచేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. డిపాజిటర్లు ఇన్వెస్టర్లు భయాందోళనలు చెందేలా కొంతమంది వ్యవహరించారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన నిజాయితీవంతమైన పట్టుదలతో వచ్చిన తమ ప్యానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆదరించాలని కోరారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక్క ఛాన్స్ ఇస్తే అర్బన్ బ్యాంకు రూపురేఖలే మారుస్తామని అనేక సంస్కరణలు తీసుకొస్తామని రాజేందర్రావు హామీ ఇచ్చారు. ప్యానల్ అభ్యర్థులంతా పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్, కనకరాజు, పొన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక , మంచిర్యాల ,అక్టోబర్ 26:



బాలసదనము భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ, ఆశ్రయం కొరకు ప్రభుత్వం 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైసింగ్ 2047 సమిష్టిగా సాధిద్దాం...

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక, మంచిర్యాల,అక్టోబర్ 26:





తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎ ఎం సి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పి.) కె.వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో ననంబర్ 1 స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను పరుస్తుందని, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలి

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు

కామారెడ్డి ,అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాజధాని లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ప్రచారం నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ ల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాజధానిలో జరిగిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మరింత అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు సూచించారు. మైనార్టీ బిసి ఎస్సీ ఎస్టీ ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడేవిధంగా ఇంటింటికి వెళ్లి డివిజన్ల వారీగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు

-మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియా లో పూర్తిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు.
-ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు.
-టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.
-రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు

అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



మతద్వేషాలను రెచ్చగొట్టేలా పోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి ఆదివారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన లోనె సుమిత్, పజారె పవన్, కాంబ్లే ప్రషిత్‌లు బీమా కోరెగావ్ పాటపై కత్తులతో దాడిచేసే వీడియోను పోస్టు చేశారు. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైన మతద్వేషాలను రెచ్చగొట్టే, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మరణాయుధాలతో పోస్టు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వారిపై, అడ్మిన్లపై సైతం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

-కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
-మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి-కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.పాల్వంచ అయ్యప్ప నగర్ లోని,పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న,కొత్వాల, మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా,రైతు,రుణమాఫీ,సన్నధాన్యానికి క్వింటాకు 500 రూ//బోనస్,రైతు బీమా,వంటి పథకాలు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ ధరలపై గ్యాస్ పంపిణీ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, తెల్ల రేషన్ కార్డుల,పంపిణీ వంటి మహత్తర పథకాలు చేపట్టిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ళకు 5 లక్షల రూ//,భూభారతి చట్టం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందని,కొత్వాల, అన్నారు. ఈ నెల 28 తేదీన మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి-కొత్వాల, ఈనెల 28 తేదీన,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినంలి సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా జరపాలని,కొత్వాల,అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో కేక్ కటింగ్ జరపాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో అన్నదానాలు నిర్వహించాలన్నారు.ఫ్లెక్సీలు కట్టించి జన్మదిన కేక్ కటింగ్ లు జరపాలని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, దారా చిరంజీవి,ఉండేటి శాంతి వర్ధన్,వై వెంకటేశ్వరరావు,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ బాబు,వాసుమల్ల సుందర్రావు,ఆవుల మధు,రవి గౌడ్, ఓల్లపల్లి రాంబాబు,గుగులోతు నందిని,భానోత్ బాలాజీ నాయక్, భూక్య ప్రసాద్,బండి నాగరాజు,పి వెంకన్న,బి అశోక్,ధర్మసోత్ చిన్న రాములు, ఉమా ప్రసాద్,సదాశివ, తెల్లం మల్లేష్,మాలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కుమారుని వివాహానికి హాజరై వధూవరును ఆశీర్వదించిన

-వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో హాజరైన ఐఎన్టీయుసి నాయకులు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, బీనాదేవి దంపతుల కనిష్ఠ పుత్రుడు అనుదీప్ వివాహం ప్రియాంక తో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆర్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు,జరిగిన వివాహ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ ల లోని ఐఎన్టీయుసి నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచి కమిటీ మెంబర్స్, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్, ఫిట్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారి వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, జీదుల రాజేశ్వరావు, తీగల క్రాంతి కుమార్, సైమన్, మల్లారపు కొమరయ్య, కాసర్ల సమ్మయ్య, రామారావు, చిలక రాజయ్య, మల్లికార్జున్,డి.శంకర్ బాబు, వై శంకర్రావు, భానుకమల్, లెనిన్, రఫి, వెంకటస్వామి, సాంబశివరావు, కోలుగూరి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్, క్రాంతికుమార్,పవన్, రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి, ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్స్ అందజేసిన

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో, కొల్లి ఫౌండేషన్ వ్యవస్థగా అధ్యక్షురాలు కల్పనా చౌదరి,ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థుల్ని ఉద్దేశించే మాట్లాడుతూ కష్టపడి చదువుతున్న నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం చాలా సంతోషకరమని తన ద్వారా ఇలాంటి సహాయాన్ని అందించడం మనసుకు తృప్తిగా ఉందని అన్ని దానములో కన్నా విద్యా దానం గొప్పదని తన ద్వారా ఇంకా ఎన్నో సేవలు అందించి గ్రంథాలయాల అభివృద్ధికి మా కొల్లి ఫౌండేషన్ ద్వారా అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీదేవి పల్లి, ఈశ్వర్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,లో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు,కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు,పల్లపోతు శ్రీనివాస్(వాసు)కవితలక్ష్మీలలి కుమార్తె,సందేష్నలక్ష్మి,నితీష్, ల నిశ్చయ తాంబూలాల వేడుకల్లో,కొత్వాల,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ మండలం పరిధిలోని,జగన్నాధపురం, కాంగ్రెస్ నాయకులు,కొండం పుల్లయ్య, మనుమరాలు,మనమడి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో,కొత్వాల సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి ఉద్యోగి,బిరుదుల అప్పారావు,అనితల,కుమార్తె,ప్రియాంక,కార్తీకుల, వివాహ వేడుకల్లో,కొత్వాల దంపతులు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ బొల్లేరుగూడెం, నివాసి,టామ్ టామ్ రవి(ఎలటెక్ ),జ్యోతిల,కుమార్తె,నవీన,శ్రీ కిరణ్,ల వివాహ వేడుకల్లో,కొత్వాల,దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,వెంకటేశ్వరరావు,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- చైర్మన్ గుమ్మడి శ్రీదేవి.

చిట్యాల, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక):



మండలంలోని ఆంజనేయ అగ్రోస్ కాటన్ మిల్లు లో సీసీఐ పత్తి కొనుగోలు ను ప్రారంభించనట్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ( నేడు) జరిగే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సీసీఐ ద్వారా పత్తి అమ్ముకునే రైతులు 'కపాస్ కిసాన్' యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని రావాలన్నారు. పత్తిలో తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండేలా చూసుకోవలని, సమస్యలుంటే 18 00 599 57 79లను సంప్రదించాలని కోరారు.

## బోధన్ పట్టణంలోని సాయిబాబా కమాన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న బోధన్ పోలీసులు



తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్. 26.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రతిరోజు బోధన్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ చేయడం జరుగుతుంది ఈరోజు ఆదివారం కూరగాయల మార్కెట్లోకి వచ్చే ప్రతి ఒక్కరికి జేబుదొంగలు ఉంటారు జాగ్రత్తగా అని చెప్పడం జరుగుతుంది బోధన్ టౌన్సై వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో బోధన్ టౌన్ పోలీసులు టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ మరియు ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధరించాలని చెప్పడం లేనియెడల పైన విధించడం జరుగుతుందని త్రిబుల్ రైడింగ్ చేయకూడదని చేసినవారికి పైన విధించడం జరుగుతుంది ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా హెల్మెట్ ధరించాలని పోలీసులు చూపించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



లక్షెట్టిపేట,అక్టోబర్ 26,తెలంగాణ పత్రిక:

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ లో దండేపల్లి , లక్షెట్టిపేట్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నాయని తెలిపారు. అనంతరం 95 మంది లబ్దిదారులకు రూ. 29,0,4000 ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక అశ్వారావుపేట అక్టోబర్ 26

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పర్యటించి వివిధ గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతులను పరిశీలించారు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు అలాగే ఉసిర్లగూడెం వినాయకపురం గ్రామాలలో శుభకార్యాలలో పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కామయ్యపాలెం గ్రామంలో వీరంకి ప్రసాద్ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం దొంతికుంటలో నూకాలమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి పూజకార్యక్రమంలో పాల్గొన్నారు ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మల్లాపూర్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలము లోని ముత్యంపేట గ్రామ శివారులో సాయంత్రం టీఎస్16 యు డి 3749 నెంబర్ గల ఐచర్ వ్యాన్ టూ వీలర్ నంబరు టీఎస్ 21 సి 1544 ను టక్కరు ఇవ్వగా టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి ఎర్ర బావయ్య, వ , 52 సం, కులం మాదిగ గ్రామం సాతరా0 క్రిందపడి తలకు గాయాలయి అక్కడికక్కడే చనిపోయినాడు మృతుని బాడీని అంబులెన్స్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు ద– భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## తన క్యాంపు కార్యాలయ ఉద్యోగి..దీపక్ వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం: ఎంపీ క్యాంపు కార్యాలయ ప్రభుత్వ ఉద్యోగి హరి నటరాజ గురు దీపక్ వివాహం పండితాపురం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరగగా..ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలు అందజేశారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ మొంథా ఎఫెక్ట్ తో రైతులు విలవిల




అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. ఆదివారం మండలంలోని చల్వాయి గోవిందరావుపేట పసర ముద్దుల గూడెం గాంధీ నగర్ లక్ష్మీపురం తదితర గ్రామాల్లో స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను కొద్దిగా గొప్ప వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరవస్తు సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో ఆకాశంలో మబ్బులు వస్తుండడంతో ఎక్కడ ధాన్యం తడిసిపోతుందో వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఓపెన్ కాకపోవడం వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం లేక రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ అలెర్ట రైతులు కోతలను నిలిపివేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

**-కార్యదర్శులతో కాలంవె లబుచ్చుతున్న వైనం.**

**-ప్రజా ప్రతినిధులు లేక మౌలిక సదుపాయాల కొరత**

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

సర్పంచుల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్న ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలో ప్రజా సమస్యల పట్టించుకునే వారే కరువయ్యారు. వీధి దీపాలు వెలగక, రోడ్లపై మురుగునీరు,మౌలిక సదుపాయాల కొరత దీనికి తోడు చినుకు పడితే చిత్తడే పాలనంత అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో మండల అధికారులకు తమ విధినిర్వహణతో పాటు అదనంగా ఒక్కో అధికారిని రెండు గ్రామాలకు




ప్రత్యేక అధికారులుగా కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశించినప్పటికీ పర్యవేక్షణ మాత్రం పక్కదారి పడుతుందని గ్రామంలో సమస్యలు ఉన్నాయంటూ పంచాయతీ కార్యదర్శికి , ప్రత్యేక అధికారికి పలుమార్లు మొరపెట్టుకున్న సమస్యల పరిష్కారానికి



మోక్షం కలగడం లేదంటూ ఇకనైనా సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ధార్మిక కార్యక్రమాలు లక్ష్యంగా ముందుకుశివశక్తి జిల్లా ఇన్‌చార్జ్ ఎంపీ శ్యామ్‌రావు







**– ఆదిలక్ష్మి ఆశ్రమం సందర్శన**

సంగారెడ్డి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జహీరాబాద్ / న్యాల్ కల్ :హిందూ ధర్మ పరిరక్షణతో పాటు పురాతన ఆలయాల పరిరక్షణె లక్ష్యంగా పెట్టుకొని శివశక్తి సంస్థ ముందుకు వెళ్తోందని జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్‌రావు తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం ముంగిలోని ఆదిలక్ష్మి ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. జహీరాబాద్‌కు చెందిన శివ పూజ సామగ్రి యాజమాని కె.ఎస్. రెడ్డి భూ లక్ష్మీ దేవి అమ్మవారిపై తీస్తున్న షార్ట్ ఫిల్మ్‌ను పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్ ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా పాల్గొన్నారు.

# నేడే కామారెడ్డి జిల్లామద్యం షాపుల లక్కీడ్రా

**-జిల్లా ఎక్సైజ్ సూపర్ హింటెండెంట్ హనుమంతరావు**

కామారెడ్డి, అక్టోబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో గల రేణుక దేవి కళ్యాణ మండపంలో ప్రభుత్వము లక్కీ డ్రా తీయబడుతున్నందున దక్కాసుదారులు సకాలంలో ఫంక్షణాలకు చేరుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ హనుమంతరావు ప్రకటనలో తెలిపారు.ప్రియమైన ఏ4 షాపుల దరఖాస్తుదారులకు, ఏ4 షాపుల కోసం



లాటరీ ద్వారా ఎంపిక ఉదయం 11:00 గంటలకు సిరిసిల్ల రోడ్ లో గల రేణుకా దేవి కళ్యాణ మండపం లో జరుగుతుంది. అసౌకర్యం లేకుండా ఉండేందుకు దరఖాస్తుదారులు ఉదయం 9:00 గంటలలోగా ప్రాంగణానికి చేరుకోవాలి. దయచేసి మీ అసలు దరఖాసుదారులు రిసిప్ట్ కం ఎంట్రీ పాస్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలి. మొబైల్ ఫోన్‌లు హాల్‌లోకి అనుమతించబడవు. లాటరీ ద్వారా ఎంపికైన విజేతలు అదే రోజు/తరువాతి రోజునే షాప్ ఎక్సైజ్ ట్యాక్స్ యొక్క మొదటి వాయిదాను చెల్లించి, కామారెడ్డి కార్యాలయం నుండి షాప్ కేటాయింపు నిర్ధారణ పత్రాన్ని పొందాలి. లాటరీ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు క్రమశిక్షణ పాటించి, సహకరించాలి. రేణుకా దేవి కళ్యాణ మండపం ,సిరిసిల్ల రోడ్ ,కామారెడ్డి

## సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ సి.సి.ఐ. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,దరైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు.8% శాతం తేమతో 8110/- రూపాయలు పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు.పత్తి,వరి, మిర్చి,మొక్కజొన్నలు,పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు



ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు.వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు రైతుల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు పెట్టి వారి నడ్డివిరిచారని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు స్వరూప, ప్రకాష్ రావు మరియు శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## కల్వకుర్తిలో ఖోఖో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఖోఖో శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు కల్వకుర్తి బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్లో పది రోజులపాటు జరిగే శిక్షణ శిబిరంలో సీనియర్ పురుషులు మహిళలు పాల్గొని నవంబర్ 7న పెద్ద పెల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలకు విద్యార్థులు తరలి వెళ్ళున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలనుంచి విద్యార్థులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని, ఇంత



మంచి కార్యక్రమం కల్వకుర్తి నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి క్రీడ కార్యక్రమాలు కల్వకుర్తిలో మరిన్ని నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్గనైజర్ రాజుని అభినందించారు. తెలంగాణ కోకో అసోసియేషన్ కోశాధికారి హాలో ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఈ క్యాంపుకు వారి అండదనులతో నిర్వహిస్తున్నాం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో ఎక్కడ లేని విధంగా ఖోఖో క్యాంపు, సెలక్షన్లు ఎక్కడ జరిగిన వారి సహాయ సహకారాలు మాకు ఎప్పుడు ఉంటాయని అలాంటి పెద్దాయన మాకు దగ్గర అవడం ఎంతో సంతోషమని కల్వకుర్తి ఆర్గనైజర్ రాజు అన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కున స్కైలాబ్, కల్వకుర్తి పరిసర ప్రాంత పీడీలు పురన్ చంద్, ప్రకాష్, జగన్ పీఇటి లు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.